TELANGANA VANI TELUGU DAILY
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana

సంపుటి : 15 సంచిక :76 ఎడిటర్ : జేరిపోతుల సంపత్ కరీంనగర్, హైదరాబాద్ శుక్రవారం 02-05-2025

## కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ,మే1**


ఓటర్ల జాబితాను నవీకరించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఓటర్ల జాబితాను జనన, మరణ ధ్రువీకరణ రికార్డులతో అనుసంధానం చేయనున్నట్లు ఇసి గురువారం ప్రకటించింది. ఓటర్ల జాబితాలో పవిత్రతను నిర్ధారించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. భారత రిజిస్ట్రార్ జనరల్ నుండి ఎలక్ట్రానిక్‌గా ఎప్పటికప్పుడు మరణ నమోదు డేటాను సేకరించి, ఓటర్ల జాబితాను నవీకరిస్తామని వెల్లడించింది. ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు మరణాల గురించి సకాలంలో సమాచారం అందుకుంటారని, మరణించిన వారి బంధువుల నుండి అభ్యర్థన వచ్చే వరకు వేచి చూడకుండా బూత్‌స్థాయి అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి సమాచారాన్ని ధృవీకరించడానికి వీలు కలుగుతుందని పేర్కొంది.

## కులగణనలో తెలంగాణ
# రోల్ మోడల్

- ➩ మా అనుభవాన్ని ఉపయోగించుకోండి
- ➩ మేం అనేక రకాలుగా కసరత్తు చేసి అనుభవం పొందాం
- ➩ రాహుల్ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గక తప్పలేదు
- ➩ రాష్ట్రం యూనిట్‌గా కులగణన చేపట్టాలి
- ➩ పలు రకాల కమిటీలు వేసి స్పష్టంగా ముందుకు వెళ్లాలి
- ➩ ఏడాది కాలపరిమితిలో గణనను పూర్తి చేయాలి
- ➩ మీడియా సమావేశంలో కేంద్రానికి సిఎం రేవంత్ సూచనలు

**హైదరాబాద్,మే1**

కులగణనలో తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచిందని, రాహుల్ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గక తప్పలేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ మార్గనిర్దేశర ప్రకారం,
తెలంగాణలో కుల గణనను సక్రమంగా నిర్వహించి, దేశానికి ఒక మోడల్‌గా నిలిపింది. గురువారం సిఎం మీడియాతో మాట్లాడారు. కేశవరావు, మధుయాష్కీలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని యూనిట్‌గా కుల గణన చేయడం అత్యంత అవసరం అని చెప్పారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం, వర్గం ఉందని ఆయన వివరించారు. ఆయన చేసిన సర్వే 8 పేజీల ప్రశ్నావళి ద్వారా రూపొందించబడింది. ఈ సర్వేలో ప్రైవసీ యాక్ట్‌ను కూడా అనుసరించామని, 95 వేల మంది ఎన్యూమరేటర్లను నియమించి, సర్వే మానిటరింగ్ కోసం సూపర్ వైజర్లు నియమించామని తెలిపారు. సర్వేలో 3 శాతం మంది పాల్గొనకపోవడం వల్ల తిరిగి వారికి అవకాశం ఇచ్చామనీ, తెలంగాణ మోడల్ దేశానికి



ఆదర్శంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు కేంద్రమంత్రి మోడీకి రేవంత్ రెడ్డి సలహా ఇస్తూ...కేబినెట్ మంత్రులతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి, టర్మ్ ఆఫ్ రిఫరెన్స్‌ను రూపొందించండని ఆయన పేర్కొన్నారు. అలాగే, కుల గణనను సమాజానికి ఎక్స్-రే లాంటిదిగా భావించారు, దీనికి సంబంధించిన ఎక్స్‌పర్ట్ కమిటీని ఏర్పాటు చేయాలని రాహుల్ గాంధీ సూచించారు. మేము 57 ప్రశ్నలు 8 పేజీల ప్రశ్నావళిలో రూపొందించాం. ప్రజల సమాచారాన్ని గోప్యంగా ఉంచాము. కేవలం ఆయా కులాల పర్సంటేజ్ మాత్రమే ఇచ్చామని రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్రం దీనికి మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, కుల గణనకు ముందు వచ్చిన కేంద్రానికి అభినందనలు తెలిపారు. జనగణనతో పాటు- కులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కేంద్రం నిర్ణయంపై రాజకీయాలు మాట్లాడదల్చుకోలేదని వెల్లడించారు.కుల గణనపై తెలంగాణ రాష్ట్రానికి అవగాహన ఉందన్నారు. కుల గణన కోసం దేశ వ్యాప్తంగా ఒక కమిటీ- ఏర్పాటు- చేయాలన్నారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం ఒక్కో జాబితాలో ఉందని తెలిపారు. కుల గణన కోసం మంత్రులతో ఒక కమిటీ ఏర్పడి చేయాలని.. అధికారులతో, నిపుణులతో ఒక కమిటీ వేసి అధ్యయనం చేయాలని సూచించారు. కులగణన కోసం తెలంగాణ మోడల్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కేంద్రానికి తెలిపారు. మంత్రుల కమిటీ- వెంటనే నియమించాలన్నారు. మంత్రుల కమిటీకి తోడుగా నిపుణుల కమిటీని వేయాలన్నారు. ఈ రెండు కమిటీలతో దేశవ్యాప్తంగా అధ్యయనం చేయించాలని తెలిపారు. అలాగే ఈ వ్యవహారమంతా ఏడాదిలోగా పూర్తి చేయించాలన్నారు. తాము ప్రజల నుంచి, ప్రజా సంఘాల నుంచి అనేక విషయాలు, సూచనలు తీసుకొని కులగణన చేశామన్నారు. కుల గణన కోసం 95,000 ఎన్యూమరేటర్లను నియమించామని.. పది మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్ వైజర్‌ను నియమించినట్లు- చెప్పారు. మంత్రుల కమిటీ- ఎప్పటికప్పుడు పర్యవేక్షించిందన్నారు. కుల గణన చేసిన తర్వాత పబ్లిక్ డొమైన్‌లో పెట్టామని.. కుల గణనలో పాల్గొనని వాళ్ళకి మరోసారి అవకాశం ఇచ్చామన్నారు. మూడు నెలల్లోనే ఎలాంటి ఇబ్బందులు రాకుండా కుల గణన చేశామని తెలిపారు. కుల గణన విషయంలో కేంద్రంతో కలిసి నడవడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

## ఎంటర్‌టైన్ మెంట్
# హబ్‌గా భారత్

- ➩ వేవ్స్ సదస్సు ప్రారంభంలో ప్రధాని మోడీ
- ➩ హాజరైన చిత్రరంగ ప్రముఖులు



**ముంబయి,మే1**

భారత్ ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా మారుతుందని భారత్ ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ముంబయిలో జరుగుతున్న వేవ్స్ సమ్మిట్ ను మోడీ ప్రారంభించారు. వేవ్స్ సదస్సుకు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సృజనాత్మక హబ్ గా తయారై కొత్త అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నారు. సంప్ర దాయ, నవతరాలను సమన్వయం చేయాలని సూచించారు. మనదేశంలో 1913 లో తొలి చిత్రం రాజా హరిశ్చంద్ర విడుదలైందన్నారు. గేమింగ్ రంగంలో యువతకు అనేక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. 50 దేశాల గాయకులు కలిసి వైష్ణవ జనతో గీతం ఆలపించారని పేర్కొన్నారు. ప్రతిభ, సృజనాత్మకతల ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేయాలని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు.నాలుగు రోజులపాటు- ప్రతిష్ఠాత్మకంగా వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంట్టంల్గ÷న్మెంట్ సమ్మిట్ -వేవ్స్ జరగనుండగా, ముంబై వేదికగా జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో అట్టహాసంగా ప్రారంభమైంది. 'కనెక్టింగ్ క్రియేటర్స్.. కనెక్టింగ్ కంట్రీ-స్' అనే ట్యాగ్ లైన్ తో ఈ వేవ్స్ సమ్మిట్ ను నిర్వహిస్తుంది. ఇది మీడియా, వినోద పరిశ్రమలను ఒకచోట చేర్చే నాలుగు రోజుల కార్యక్రమం కాగా, ఆ కార్యక్రమానికి మీడియా, వినోద రంగానికి చెందిన సీఈఓలు, పరిశ్రమలకి చెందిన ప్రముఖులు హాజరు కానున్నారు.

## సమ్మె ఆలోచన విరమించుకోండి

**హైదరాబాద్,మే1**

ఆర్టీసీ కార్మికులు సమ్మె ఆలోచన వీడండని మే డే వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోంది.. ఇది మీ సంస్థ.. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులపైనే ఉంది అన్నారు. గత పదేళ్లలో విధ్వంసం జరిగింది.. రాష్ట్రంలో ఆర్థిక దోపిడీ కొనసాగిందన్నారు. ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి.. ఏదైనా సమస్య ఉంటే మంత్రిగారితో చర్చించండి.. వచ్చే ఆదాయమంతా మీ చేతిలో పెడతాం.. ఎలా ఖర్చు చేద్దామో మీరే సూచన చేయండి అన్నారు. అణాపైసా కూడా నేను ఇంటికి తీసుకెళ్లేది లేదు.. మీ కోసమే ఖర్చు చేస్తాం.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు.. అందుకే ఒకసారి ఆలోచించండి అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన మేడే వేడుకల్లో సిఎం పాల్గొని ప్రసంగించారు. కష్టమైనా, నిష్ఠూరమైన ఉన్నది ఉన్నట్టు- చెప్పాల్సిన బాధ్యత నాపై ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. సమ్మె పోటు- రాష్ట్రానికి నష్టం చేస్తుంది.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతోంది..

## కులగణను ఏనాడూ పట్టించుకోని కాంగ్రెస్

- ➩ తెలంగాణలోనూ తూతూత మంత్రంగా సర్వే
- ➩ ఎవరో డిమాండ్ చేస్తే తీసుకున్న నిర్ణయం కాదు
- ➩ కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్,మే1**

బీసీలకు న్యాయం చేయడానికి భాజపా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు కులగణన జరగలేదని, దేశాన్ని దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఆ ఊసే ఎత్తలేదని అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. మండల్ కమిషన్ నివేదికను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పక్కకు పెట్టిందన్నారు. హస్తం పార్టీ బీసీలను పక్కకుపెట్టి ముస్లింలకు ప్రాధాన్యత ఇస్తోందని దుయ్యబట్టారు. జనగణనలో కులగణన చేర్చాలని సుష్మాస్వరాజ్ ఆనాటి ప్రధానికి లేఖ రాశారు. దేశంలో కులగణన జరిగితే బీసీలకు సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయి. ఏ సామాజిక వర్గం వెనకబడి ఉందో గుర్తించవచ్చు. వెనకబడిన వర్గాల వారికి ప్రత్యేక పథకాలు రూపొందించేందుకు ఉపయోగ పడుతుంది. కులగణన నిర్ణయం తమ విజయంగా కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకొంటోంది. అలాంటప్పుడు కాంగ్రెస్ గత 60 ఏళ్లలో ఎందుకు చేయలేదు. ఇది రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డికి భయపడి తీసుకున్న నిర్ణయం కాదు. సామాజిక న్యాయానికి భాజపా కట్టుబడి ఉన్నందున కులగణన నిర్ణయం తీసుకున్నాం. కాంగ్రెస్‌లా.. ముస్లింలను బీసీల జనాభాలో చేర్చి మోసం చేయం. తెలంగాణ, కర్ణాటకలో కులగణనను కాంగ్రెస్ తూతూమంత్రంగా చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది నిజమైన కులగణన కాదు' అని కిషన్‌రెడ్డి ఆరోపించారు. ప్రధాని మోడీ నేతృత్వంలో క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. త్వరలో జరగబోయే జనగణనలో కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు.. ప్రధానికి హృదయపూర్వక ధన్యవాదాలు.. దేశంలో సానుకూలమైన మార్పుకు, కులగణన.. చరిత్రాత్మకమైన కులగణన, చరిత్ర పుటల్లో నిలిచిపోనుంది అన్నారు.



# కుడితిలో పడ్డ ఎలుకలా కాంగ్రెస్

కులగణనపై కేంద్రం అనూహ్య నిర్ణయం తీసుకోవడంలో రాజకీయ ఎత్తుగడ ఉండే ఉంటుంది. పహల్గాం సంఘటనకు ప్రతీకారంగా కేంద్ర ప్రభుత్వం అసాధారణ రీతిలో ప్రతిస్పందించే అవకాశాలు ఉన్నాయని అందరూ భావిస్తున్న తరుణంలో అనూహ్యంగా కేబినేట్ కులగణన నిర్ణయం తీసుకుంటుందని ఎవ్వరూ ఊహించలేదు. ఓ రకంగా కులగణనతో మోడీని ఇరుకున పెట్టాలని చూసిన రాహుల్‌ను గట్టి దెబ్బే కొట్టారని అనుకోవాలి. తెలంగాణ రోల్ మోడల్ అంటూ రాహుల్ ఎంతగా వగచినా...ఇక్కడ చేసిన కులగణనతో ఒరింగేమీ లేదు. కులగణన చేపట్టామని చెబుతున్న సిఎం రేవంత్ రెడ్డి ముందుగా సిఎం సీటును బిసిలకు ఇవ్వలేరు. ఇవ్వాలని రాహుల్ కూఢా పట్టుబట్టలేరు. అలాగే కులగణన కావాలంటూ గొంతుచించుకుంటున్న రాహుల్ తమ కుటుంబంలోని మూడు పార్లమెంట్ సీట్లను ముగ్గురు బిసిలకు ఇవ్వలేరు. కేవలం రాజకీయ డ్రామాల కోసం ఏదో ఒక సమస్యను తెరపైకి తేవడం, వాదులాడడం, గొంతు చించుకోవడం తప్ప..నిజంగా పేదలకు మంచి చేయాలన్న ధృఢసంకల్పం రాజకీయ నాయకుల్లో కొరవడుతోంది. దళితులు, ఆదివాసీలు, బిసిల పేర్లు చెప్పి ఓట్లు దండుకునే యత్నం తప్ప మరోటి కాదు. దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి మధ్యలో కొన్నేళ్లు తప్ప కాంగ్రెస్ అధికారంలో ఉన్నా..కులగణనపై నోరు మెదపలేదు. పదేళ్ల యూపిఎ పాలనలో కూడా రాహుల్‌కు ఈ ధ్యాస రాలేదు. మోడీ అధికారంలో రావడం...పాతుకు పోగానే రాజ్యాంగం, కులగణన గుర్తుకు వచ్చి ఊరూవాడా ప్రచారం చేసుకుంటున్నారు. తెలంగాణలో కూడా అనేకానేక సమస్యలు ఉన్నాయి. వాటిని పరిష్కరించే ప్రయత్నాలు చేయడం లేదు. ఎన్నికల ముందు ప్రస్తావించిన సమస్యలపై పట్టింపు లేదు. అవినీతిలో కెసిఆర్ మునిగాడని, పదిలక్షల కోట్లు సంపాదించారని పదేపదే పాటపాడుతున్న అధికార కాంగ్రెస్ అవినీతిని రుజువు చేయలేక చతికిల పడింది. అందుకే రాజకీయాల్లో ఎవరి ఎజెండాలు వారివే. వాటిని తిప్పికొట్టేందుకు సహజంగానే ఎత్తులు వేస్తుంటారు. కాంగ్రెస్‌ను మరింత దెబ్బకొట్టే ఉద్దేశ్యంతో ఇక వారికి ఈ అంశంపై మాట్లాడే అవకాశం లేకుండా చేయడమే మోడీ ఎత్తుగడగా కనిపిస్తోంది. కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఇలాగే చూడాలి. కులగణనకు నెహ్రూ వ్యతిరేకమంటూ, రిజర్వేషన్లను రాజీవ్‌గాంధీ లోక్‌సభలోనే వ్యతిరేకిం చారంటూ బిజెపి నుంచి విమర్శలు వచ్చాయి. మండల్ కమిషన్ సిఫార్సులను ఇందిరాగాంధీయే తొక్కిపట్టారని ఆరోపణలూ ఎక్కుపెట్టారు. సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కులగణన గురించి ఆలోచన చేయలేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు చేయలేదన్న బిజెపి ప్రశ్నలకు కాంగ్రెస్ వద్ద సమాధానం లేదు. కాంగ్రెస్ తన విధానాలకు భిన్నంగా కులగణనను ప్రధాన రాజకీయ అజెండాగా మలచుకుని దానిచుట్టే కార్యాచరణను రూపొందించుకుంది. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సొంతంగా 400 సీట్ల ఆధిక్యతను సాధించకుండా చేయటంలో కాంగ్రెస్ రాజ్యాంగం, కులగణన ప్రచారం బాగానే అడ్డుపడింది. మోదీ కోరినట్లుగా 400 లోక్‌సభ స్థానాలను కట్టబెడితే రిజర్వేషన్లను బీజేపీ రద్దుచేస్తుందని కాంగ్రెస్ ముమ్మరంగా ప్రచారం చేసింది. దేశంలోనే మొట్టమొదటి సారిగా, ఎంతో పకడ్బందీగా తెలంగాణలో కులగణనను విజయవంతంగా పూర్తిచేశామనీ, దీనికి తామే రోల్ మోడల్ అని రేవంత్‌రెడ్డి ఇప్పటికీ పదేపదే ప్రచారం చేస్తున్నారు. అందుకే బిజెపి ఓ రకంగా ఎత్తుకు పైఎత్తు వేసిందనే చెప్పాలి. కాంగ్రెస్ ఎక్కుపెట్టిన కులగణన అస్త్రంను దెబ్బతీసే ఆలోచనలో భాగంగానే బిజెపి జనగణన-కులగణను ఆమోదించి ఉంటుంది. ఓ రకంగా రాజకీయంగా కాంగ్రెస్‌ను దెబ్బకొట్టే ప్రయత్నం గానే చూడాలి. ఇది కాంగ్రెస్ చంకలు గుద్దుకుని ఎగిరే సందర్భం కూడా కాదు. బిజెపిని తక్కువ అంచనా
వేసిన రాహుల్ తను తీసుకున్న గోతిలో తానే పడ్డారు. బిజెపి ఇలా చేస్తుందని ఊహించవుండరు. కులగణనపై కాంగ్రెస్ రాజకీయంగా మరింత విజృంభించకుండా బీజేపీ పావులు కదిపిందని చెప్పాల్సిందే. కులంతో పాటు ఉద్యోగ, విద్య, ఆస్తుల వివరాలను పక్కాగా సేకరించి వాటిని బహిరంగపరిస్తే అసలు రంగు బయటపడుతుంది. ఒక్క కులంతోనే సరిపుచ్చకుండా సామాజికంగా వారి అర్థిక స్థిగతులను కూడా వెలికి తీస్తే మంచిది. అప్పుడు కుల జనాభాను బట్టి ఉద్యోగాలు, పదవులు ఉండాలని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న డిమాండ్‌కు అర్థం లేకుండా పోతుంది. ఎందుకంటే మారిన ప్రపంచ పరిస్థితుల్లో కులాల ఆధారంగా వారి ఆర్థిక సామాజిక పరిస్థితిని నిర్వచించలేని రోజులు ఇవి. కుల రిజర్వేషన్లు వచ్చినా అవి కేవలం..ప్రభుత్వ ఉద్యోగాలకూ, ప్రభుత్వ విద్యాసంస్థలకూ మాత్రమే పరిమితం అయ్యే అవకాశాలే ఎక్కువ.



## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే గండ్ర

**మొగుళ్ళపల్లి మే 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



మొగుళ్లపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లోని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చెక్కులను అందజేశారు. మొగుళ్లపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు నిత్యం సంక్షేమ పథకాలను అందజేస్తూ ముందుకు పోతుందని వారు అన్నారు ఈ మధ్యకాలంలో వివాహం చేసిన ఆడపిల్ల తల్లిదండ్రులకు చెక్కుల ను అందజేశారు. మొగుళ్లపల్లి మండలంలో 26 లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు ఒక్కో లబ్ధిదారునికి లక్ష 116 లో మొత్తం గాను 26 మందికి అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జే సునీత ఎంపీడీవో యు . సుభాష్ చంద్రబోస్ గిర్ధవార్ శివరామ కృష్ణ పిఏసిఎస్ చైర్మన్ నర్సింగరావు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి రఫీ మండల నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## భారతీయ భాషా సన్మాన్ యువ పురస్కారం-2025 అందుకున్న డాక్టర్ గిన్నారపు ఆదినారాయణ.

**చిట్యాల మే 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



పశ్చిమ బెంగాల్‌లోని కలకత్తాలో భారతీయ భాషా పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారతీయ భాషా సన్మాన్ యువ పురస్కారం-2025 కార్యక్రమంలో తెలుగు భాష నుండి చిట్యాల మండలంలోని వెంకట్రావుపల్లి సి గ్రామానికి చెందిన డాక్టర్ గిన్నారపు ఆదినారాయణ ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును అందుకున్నారు. గురువారం మే 1, 2025 జరిగిన ఒక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన పూర్వ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అనురాధ లోహియా అవార్డును బహూకరించారు. భారతీయ భాషలు, సాహిత్యంలో కృషి చేసిన యువ పరిశోధకులు, రచయితలను సత్కరించేఈ కార్యక్రమంలో డాక్టర్ గిన్నారపు ఆదినారాయణ సేవలను కొనియాడారు. ప్రొఫెసర్ అనురాధ లోహియా మాట్లాడుతూ.

ఈ యువ అవార్డు గ్రహీతలు భావి సమాజ చైతన్యానికి మార్గదర్శకులు. వీరి సాహిత్య కృషి భారతీయ భాషల సంరక్షణ, ప్రచారంలో కీలక పాత్ర పోషిస్తుంది. అని పేర్కొన్నారు. కార్యక్రమంలో భారతీయ భాషా పరిషత్ అధ్యక్షులు డాక్టర్ కుసుమ్ ఖేమాని, డైరెక్టర్ శ్రీ శంభునాథ్, ఉపాధ్యక్షులు ప్రదీప్ చోప్రా, సుశీల్ కాంతి తదితరులు పాల్గొని అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు. డాక్టర్ గిన్నారపు ఆదినారాయణ ప్రస్తుతం ఉస్మానియా విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ (పార్ట్‌టైమ్)గా సేవలందిస్తున్నారు. కవిగా, రచయితగా గుర్తింపు పొందిన వీరు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుండి దళిత ఆత్మకథలపై డాక్టరేట్, ఆచార్య కొలకలూరి ఇనాక్ గారి 'ఆది ఆంధ్రుడు' కావ్యంపై ఎం.ఫిల్ పూర్తిచేశారు. 'నానీల సుగుంధం' పేరుతో కవితా సంపుటిని ప్రచురించిన ఆయన, యుజిసి కేర్ లిస్టెడ్ పరిశోధన పత్రికలతో పాటు దిన, మాస పత్రికల్లో అనేక వ్యాసాలు, కవితలు రాశారు. తెలుగు భాష, సాహిత్యంలో డాక్టర్ గిన్నారపు ఆదినారాయణ చేస్తున్న కృషి యువతకు స్ఫూర్తిదాయకమని, ఈ అవార్డు వారి పరిశోధన, సాహిత్య సేవలకు గుర్తింపుగా నిలుస్తుందని భారతీయ భాషా పరిషత్ పేర్కొంది.

## మేడే ఉత్సవాలు

**మొగుళ్ళపల్లి మే 1(తెలంగాణ వాణి ప్రతినిది)**

మొగుళ్ళపల్లి మండలం లోని గ్రామలలో మేడే ఉత్సవాలు కార్మికులు ఘనంగా నిర్వహించి ఎర్రజెండా ఎగరవేసి ప్రపంచ కార్మికుల దినోత్సవం వర్ధిల్లాలి అంటూ నినదించారు. మొగుళ్లపల్లి మండలంలోని మొగుళ్లపల్లి ములకలపల్లి పిడిసిల్ల ఎల్లారెడ్డి పల్లె మోట్లపల్లి ఆకనపల్లి ఇసి పేట మెట్టుపల్లి రంగాపూర్ మరియు చింతలపల్లి పాత ఇసి పేట కొరికి శాల గ్రామాల్లో ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా ఏఐటిసి సిఐటిసి అనుబంధ కార్మికులు హమాలీలు మే డే వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో నిమ్మల రాజయ్య ఎండి న%ఎఱ% బండారి భద్రయ్య రాజేందర్ రాము శ్రీనివాస్ శ్రీధర్ రమేష్ శ్రీకృష్ణ రాంబాబు చిరంజీవి కొమురయ్య రమేష్ తో పాటు హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లై ఆధ్వర్యంలో మేడే దినోత్సవం.

**చిట్యాల మే 1 ( తెలంగాణ వాణి ప్రతినిధి)**

చిట్యాల మండలంలోని సివిల్ సప్లై హమాలీలు ఏఐటియుసి ఆధ్వర్యంలో 139వ కార్మిక దినోత్సవం మే డే ను పురస్కరించుకొని హమాలి కార్మికుడు సరిగొమ్ముల సురేష్‌కార్మిక జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సరిగొమ్ముల సురేష్ మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని, కాంట్రాక్టు మరియు ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తున్నాయని, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్నాయని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పినట్లుగా హమాలి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేస్తామనిచెప్పి కార్మికుల ఓట్లన్నీ దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ విషయాన్ని మర్చిపోయిందని ఇప్పటికైనా హమాలి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కార్మికులందరం ఏకమై పోరాటం చేస్తామని ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని అలాగే ప్రతి కార్మికుడికి ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని , ప్రతి కార్మికుడికి రెండు గదుల ఇల్లు నిర్మాణం చేపట్టి ఇవ్వాలని, పనిచేసే ప్రదేశంలో ఏదైనా ప్రమాదం జరిగితే ఈ ప్రభుత్వం ప్రతి కార్మికుడికి 20 లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో గుర్రం నర్సయ్య,మొలుగురి ఐలయ్య ,బండారి మధుకర్ ,కట్కూరి కుమారస్వామి, జన్నే సుమన్,శీలపాక నాగరాజు దాసారపు సృజన్ కుమార్, బోట్ల సారంగపాని, పర్లపల్లి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల దీక్షా దినం మే డే

**చౌటుప్పల్, మే 1 (తెలంగాణ వాణి ప్రతినిది)**




భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం మరియు సీఐటీయూ చౌటుప్పల కమిటీల ఆధ్వర్యంలో గురువారం రోజున చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో జెండాలను ఎగురవేస్తూ మే డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ చెరుపెల్లి సీతారాములు విచ్చేసి భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మల్లెబోయిన సుగుణమ్మ కార్మికురాలు మరణించడంతో వారి కుటుంబానికి సీతారాములు చేతుల మీదుగా రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. సిఐటియు రాష్ట్ర నాయకులు ఎండి పాషా అధ్యక్షతన పార్టీ ఆఫీసులో సభ నిర్వహించుకోవడం జరిగింది. మే డే ను ఒక పండగల కాకుండా దీక్ష దినంగా జరపాలన్నారు. ఈ కార్యక్రమం లో రైతు సంఘం రాష్ట్ర నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, గంగాదేవి సైదులు,గోశిక కరుణాకర్,ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు,మాండ్ర శ్రీను, భవన కార్మిక సంఘం అధ్యక్షులు గుణముని రాములు. ప్రధాన కార్యదర్శి కలకుంట్ల శివ .నాయకులు నరసింహ,బండారు నరసింహ, దండ అరుణ్ కుమార్,గోపగోని లక్ష్మణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు

**జయశంకర్ భూపాలపల్లి (తెలంగాణ వాణి ప్రతినిధి )**



ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు నిర్మిస్తామని ఆనాడు హామీ ఇచ్చామని, ఇచ్చిన హామీ మేరకు దశలవారీగా స్థలాలున్న అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. గురువారం రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం, ధన్వాడ గ్రామంలో బొడిగె భాగ్య, చేకుర్తి పావని, ఆత్మారి దుర్గ మరియు తాటి పల్లవి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి శంకుస్థాపన, పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మంథని నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు మొదటి విడతలో 1733 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలను ఎంపిక చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ కార్యక్రమాన్ని మొదలు పెట్టి దిగ్విజయంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. నిరుపేదలు ఇల్లు కట్టుకోవాలని కన్న కలలు గత 10 సంవత్సరాలలో నెరవేరలేదని అన్నారు. ఆనాటి ప్రభుత్వం ఇండ్ల నిర్మాణం చేయలేదని, ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురు చూశారని, అలాంటి వారిని దృష్టిలో పెట్టుకొని ఇల్లు లేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. మొదటి దశలో ఇంటి స్థలాలు ఉండి ఇండ్లు లేని వారిని ఎంపిక చేశామని మంత్రి వివరించారు. ఇండ్ల నిర్మాణాలను సబ్ కలెక్టర్ నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. నిర్మాణంలో ఎప్పటికప్పుడు ఇండ్ల ప్రగతి ఫోటోలు పోర్టల్ లో అప్లోడ్ చేయాలని, తప్పుడు ఫోటోలు పోస్ట్ చేస్తే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఏఐ ద్వారా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని సూచించారు. నిర్మాణ పనులను వేగవంతం చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం 400 నుండి 600 ఎస్ఎఫ్టి వరకు పరిమితి ఉందని, కొలతలు పెంచడానికి అవకాశం లేదని మంత్రి స్పష్టం చేశారు. ఎలాంటి అక్రమాలకు తావులేకుండా అర్హులైన ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కులగణన కార్యక్రమాన్ని చేపట్టి పూర్తి చేసామని తెలిపారు. ఎన్ని విమర్శలు ఎన్ని అడ్డంకులు కల్పించిన ఆలోచన చేసిన విధంగా ప్రభుత్వం లెక్క చేయక, ఎలాంటి ఇబ్బంది జరగకుండా ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించి దేశానికి ఆదర్శంగా నిలిచినట్లు తెలిపారు. సర్వేను అడ్డుకోవాలని చూసిన వాళ్ళు లబ్దిపొందాలని చూడటం అవివేకమని ఆయన స్పష్టం చేశారు. సర్వే కార్యక్రమం విజయవంతంగా ముగిసి దేశానికి ఆదర్శంగా నిలిచిందని, దేశ వ్యాప్తంగా సర్వే చేయుటకు సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరంఈ సందర్భంగా గ్రామస్థులను పిల్లలను ఎక్కడ చదివిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను హైదరాబాద్, ఢిల్లీకి పంపిస్తానని తెలిపారు. బడిబాట కార్యక్రమాన్ని చేపట్టి బడిఈడు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించే విధంగా పెద్ద ఎత్తున అవగహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణశాఖ పిడి లోకిలాల్,డిఆర్డిఓ నరేష్, డిపిఓ వీరభద్రయ్య, గృహ నిర్మాణ శాఖ ఏఈ రాయలింగు, తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో బాబు ఎంపీఓ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## " ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప"

**నల్గొండ టౌన్ / మే 01 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



చికాగో నగరంలో 139 ఏళ్ల క్రితం కార్మికుల హక్కుల కోసం పనిగంటల కోసం పోరాడుతున్న క్రమంలో అప్పటి ప్రభుత్వాలు కార్మికులపై కాల్పులు జరపడం వల్ల వేలాది మంది కార్మికులు మరణించారు. రక్తం ఏరులై పారుతున్న క్రమంలో ఒక కార్మికుడు తన చొక్కాను రక్తంలో ముంచి ఎగిరేసిన జెండానే మేడే అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. గురువారం ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా నల్గొండ పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం సిపిఎం కార్యాలయంలో పట్టణ కమిటీ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వచ్చాక కార్మికుల పట్ల వివక్ష చూపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ నాలుగు లేబర్ కోడ్లను అమల్లోకి తీసుకు వచ్చిందని, రైతాంగానికి మద్దతు ధర చట్టం తెస్తామని పార్లమెంట్లో హామీ ఇచ్చి మోసం చేసిందని, విద్యుత్ సవరణ బిల్లు తెచ్చి కేంద్రం తన పెత్తనాన్ని కొనసాగిస్తుందని అన్నారు. వ్యవసాయ కార్మికులకు జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు బడ్జెట్లో తగ్గిస్తూ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని ఆరోపించారు. జాతీయ ఉపాధి హామీ పథకం పరిరక్షణ కోసం ఉద్యమించాలని, ఉపాధి హామీ పథకాన్ని గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాలకు విస్తరింప చేయాలని అన్నారు. సమాన పనికి సమాన వేతననం చెల్లించాలని కార్మికులకు కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాషం, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, దండంపల్లి సరోజ, కోట్ల అశోక్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, గాదె నరసింహ తదితరులు ఉన్నారు.

## కార్మిక పక్షాన భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ పోరాటం

**తుంగతుర్తి:మే 1(తెలంగాణ వాణి ప్రతినిధి):**




కార్మికుల హక్కుల కోసం, వారి సమస్యల కోసం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ పోరాడుతుందని నియోజకవర్గ అధ్యక్షులు గౌడ్ చర్ల సత్యనారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో మేడే ఉత్సవాలను పురస్కరించుకొని కార్మిక పతాకాన్ని ఎగురవేసి అసువులు బాసిన కార్మికులకు నివాళులర్పించారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ...అసంఘటిత రంగంలో పని చేసే కార్మికులకు పని భద్రత కల్పించాలని అన్నారు. అంగన్వాడి సిబ్బందికిఆశా కార్యకర్తలకు, గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు పెంచిన ఘనత బిఆర్ఎస్ పార్టీదని అన్నారు. 50 మంది డ్రైవర్ కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ సహకారంతో రూ.38 లక్షల ప్రమాద బీమా చెక్కులు అందజేసినట్లు తెలిపారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు 3 వేల నుండి 4వేల మంది కార్మిక కుటుంబాలకు రూపాయ ఖర్చు లేకుండా లేబర్ కార్డులు అందజేసిన ఘనత డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ది అన్నారు. భారత రాష్ట్ర సమితిలో లేబర్ ఇన్సూరెన్స్ కార్డు కలిగి ఉండి సహజ,ప్రమాద మరణాల బాధితులకు 30 లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ చేతుల మీదుగా అందజేసినట్లు తెలిపారు. నిర్మాణరంగంలో పనిచేస్తున్నటువంటి కార్మికులను సంఘటితం చేయాలని ఆలోచనతో అసంఘటితంగా ఉన్న కార్మికులను ఒక వేదిక మీదికి తీసుకువచ్చి వారికి లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు కిషోర్ కుమార్ సహకారంతో ఇవ్వడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని పేద, బీద కార్మికులకు అండగా ఉంటున్న మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ కు, బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉంటూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీకి చెంపపెట్టు లాగా పని చేయాలని కోరారు. హక్కుల కోసం ఉద్యమిస్తే, పోరాడితే, ప్రశ్నిస్తే, అధికార పార్టీలు అక్రమంగా కేసులు పెడుతున్నారనీ అన్నారు. కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా నిబంధనలన్నీ వారి గుప్పెట్లో పెట్టారనీ తెలిపారు. ప్రభుత్వ సంపదలను అంబానీ, అదానీలకు దోచి పెడుతున్నారనీ మండిపడ్డారు. కార్మికుల హక్కులను సాధించుకునేందుకు మరోసారి కార్మికులంతా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ సహకారంతో మండలంలోని 100 మంది కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగానీ రాములు గౌడ్, బి ఆర్ ఎస్ టి యు మండల అధ్యక్షుడు గడ్డం సోమేశ్, కూరపాటి సోమేష్,బిఆర్ఎస్ మండల మహిళా కమిటీ అధ్యక్షురాలు తునికి లక్ష్మి,మల్లెపాక రాములు, పోలేపాక రాజేష్, జాజుగల్ల అంబేద్కర్, కొండగడుపుల వీరస్వామి,రమణ జయమ్మ, కనకయ్య, కోటేష్, వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు లో ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదు

### రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**తెలంగాణ వాణి, ఉమ్మడి వరంగల్ బ్యూరో, ( మే 1 ) :**

వడ్ల ధాన్యం కొనుగోలు లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోపు రైతుల అకౌంట్ లో ధాన్యం డబ్బులు పడేలా జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయాలి. ధాన్యం కొనుగోలు లు ఎలాంటి అదనపు తాలు ,తూకం పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టవద్దు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏదైనా ఇబ్బందులు సమస్యకు సలహాలు సూచనల కోసం రైతులు టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250 0333 కి కాల్ చేసి పిర్యాదు చేయవచ్చని తెలిపారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు, రాత్రి వేళ ఇబ్బందులు లేకుండా విద్యుత్ దీపాలు ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.

## కార్మికుల హక్కుల కోసం పోరాటం

### సంఘటిత, అసంఘటిత కార్మికులు ఏకం కావాలి

### బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్



**తెలంగాణ వాణి,ఉమ్మడి వరంగల్ బ్యూరో, ( మే 1) :**

మేడే సందర్భంగా లష్కర్ బజార్ వద్ద హమాలీలు, ప్లంబింగ్ వర్కర్స్ యూనియన్ల ఆధ్వర్యంలో గురువారం రోజున నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ చీఫ్ విఆర్ఏ పార్టీ అనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొని జెండా ఎగరవేశారు. అనంతరం అయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం పోరాడుతానని,కార్మిక శాఖ పరిధిలో 4 వేల ఇన్సూరెన్స్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అధికారులు స్పందించాలన్నారు. పని ప్రదేశాల్లో కార్మికులకు కావాల్సిన వసతులను యాజమాన్యాలు కల్పించి,వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ మే నెల మొత్తం కార్మికుల కోసం కార్మిక మాసోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్మికులకు ఇన్సూరెన్స్ చేయించనున్నామని,ఎందరో కార్మిక సోదరులు పోరాటాలు, ప్రాణ త్యాగాల ఫలితంగా కార్మికులకు కొన్ని హక్కులు సిద్ధించాయన్నారు. వాటిని ఆ హక్కులను కాపాడుకుంటూ, ఇంకా న్యాయంగా దక్కాల్సిన హక్కుల కోసం పోరాడుదమన్నారు. భవన నిర్మాణ, అనుబంధం రంగాల వారు బోర్డు పరిధిలో సభ్యత్వం తీసుకొని లబ్ధి పొందే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. కార్మికుల పక్షపాతిగా కార్మికుల కోసం నిరంతరం పని చేస్తానన్నారు. తన కోరికల్లా కార్మికుల పిల్లలు బాగా చదువుకొని ప్రయోజకులు కావాలని,కార్మికుల పిల్లలు కార్మికులు కాకూడదన్నారు. కార్మికుల పిల్లల చదువులకు నా సహయసహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చెన్నం మధు, నాయకులు గొర్రె విజయ్ కుమార్, నన్నెబోయిన రవి, మ్యాదరబోయిన రమేష్, రవి, కృష్ణయ్య, నయీమొద్దీన్, ఎన్ఐటీ హరి, చాగంటి రమేష్, ఎంజాల మల్లేశం, నాయిని రవి, కొలిపాక లింగయ్య, గండ్రతి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగుపల్లి లో ఘనంగా మేడే వేడుకలు

**తుంగతుర్తి: మే 1(తెలంగాణ వాణి ప్రతినిధి)**



ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే ను తుంగతుర్తి మండలం వెలుగుపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ కష్టపడి పని చేసే కార్మికుల గౌరవానికి వారి హక్కులపై అవగాహన పెంచేందుకు వారి శ్రమను గుర్తించేందుకు ప్రత్యేకంగా నిర్ణయించబడిన రోజు ఈ మేడే ప్రపంచంలోని అన్ని దేశాలు ఈ మే డే రోజు సెలవుదినంగా ప్రకటించి ర్యాలీలు చేస్తూ జెండాను ఎగురవేస్తూ సమావేశన్ని ఏర్పాటు చేసుకొవటం ద్వారా కార్మికుల కృషిని గుర్తించి వారికి గౌరవం సమర్పిస్తాయి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో వంగాల వెంకన్న గుడిపాటి మహేందర్ చింతకుంట్ల లోకేష్ చింతకుంట్ల రాములు పార్వతమ్మ చింతకుంట్ల మధు వంగాల ముత్తి రాములు గుడిపాటి సురేష్ గుడిపాటి బబ్లు గిద్దె ప్రసాద్ సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ శాఖ విద్యార్థిని బొమ్మపాల జోష్న అత్యుత్తమ ప్రతిభ

**నల్గొండ టౌన్ / మే 01, (తెలంగాణ వాణి ప్రతినిధి)**

నల్గొండ పట్టణంలోని గందవారి గూడెం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థిని బొమ్మపాల జోష్న 538 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభను చాటింది. అనుముల మండలం అన్నారం గ్రామానికి చెందిన జోష్న బాల్య దశ నుండే తల్లిదండ్రులు గంగాధర్ పారిజాతలు అందించిన సహకారంతో ప్రభుత్వంతో చదువుల్లో రాణిస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ అత్యున్నత స్థాయి మార్కులు సాధించినందుకు పాఠశాల పక్షాన మరియు గ్రామస్తులు ప్రత్యేకంగా జోష్నకు అభినందనలు తెలియజేశారు. విద్యార్థిని మాట్లాడుతూ.. భవిష్యత్తులో కూడా నిరంతర చదువుపై దృష్టి పెట్టి ఉన్నత స్థానానికి కృషి చేస్తానని తెలిపారు.

## ఎస్ఎస్సి ఫలితాల్లో పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

**మొగుళ్ళపల్లి మే 1(తెలంగాణ వాణి ప్రతినిధి)**

మొగుళ్లపల్లి మండలంలోని ఇసిపేట జడ్పిహెచ్ఎస్ విద్యార్థులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఫస్ట్ ర్యాంకు సాధించిన కదురు మేఘన ను పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ. ఇసిపేట జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించడం మరియు జిల్లాలో 558 మార్కులతో జిల్లా ఫస్ట్ గా నిలవడం ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు గ్రామస్తులకు గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గువ్వాడ జగపతిరావు ఉపాధ్యాయ బృందం మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆన్ వీల్స్ ద్వారా ప్రజలకు మరింత చేరువ



**మానకొండూర్ :ఆర్ సి మే 1 (తెలంగాణ వాణి)**

ప్రజాజీవితంలో కొనసాగుతున్నంత వరకూ ప్రజలకు సేవకు పాటుపడుతూనే ఉంటానని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి స్పష్టం చేశారు. తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో గురువారం ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ ప్రజల చెంతకు వెళ్లి ప్రజల సమస్యలు పరిష్కరించాలనే తలంపుతో చేపట్టిన ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం ద్వారా ప్రజా సేవకు పునరంకితమవుతానని పునరుద్ఘాటించారు. ఇది ఆరంభ శూరత్వం ఎంతమాత్రం కాబోదని తేల్చి చెప్పారు. ప్రజా సేవ చేయమని ప్రజలు తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారని, వారి సేవలోనే తరిస్తానని, ఎమ్మెల్యే అంటే ఎంజాయ్ చేయడం కాదని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. సమస్యలు చెప్పుకోవడానికి వ్యయ ప్రయాసలకోర్చి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఇక ముందు ఉండబోదన్నారు. వారానికి మూడు రోజులపాటు అధికారుల బృందంతో ఆయా గ్రామాల ప్రజల వద్దకు వెళతామని, అధికారుల సమక్షంలోని వారి సమస్య తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరిస్తామన్నారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా,రాష్ట్ర స్థాయి అధికారులకు, అవసరమైతే ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకు వెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. క్యాంపు కార్యాలయం చుట్టూ తిరడం వల్ల ఇబ్బందులు పడుతున్న వారికే కాకుండా అసలే క్యాంపు కార్యాలయానికి రాలేని ప్రజలకు, నిరుపేదలకు ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం వారి చింతలు తీరుస్తుందనే ధీమా ఆయన వ్యక్తం చేశారు. గుండ్లపల్లిలోని మహాత్మా జ్యోతిబా పూల్ గురుకుల పాఠశాల దుస్థితిపై ఓ యువకుడు, చావుబతుకుల్లో ఉన్న తండ్రిని బతికించుకునేందుకు ఎల్వోసీ ఇప్పించమని ఓ తనయుడు పంపించిన మెస్సేజీలే ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం రూపకల్పనకు ప్రేరణనిచ్చాయని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సమస్యల సత్వర పరిష్కారానికి సాంకేతికతను జోడిస్తామని ఆయన చెప్పారు.

సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆన్ వీల్స్ ద్వారా ప్రజల వద్దకు వెళ్లి అక్కడే సమస్యలు పరిష్కరించడం గొప్ప కార్యమని పేర్కొన్నారు. వినూత్నమైన ఈ కార్యక్రమం ద్వారా 90శాతం మేరకు సమస్యలను పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. ప్రజల మధ్యనే సమస్యలు పరిష్కరిస్తున్నందున ప్రజలంతా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమస్యల పరిష్కారానికి అవకాశాలు మెండుగా ఉన్న ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని ఇతర ఎమ్మెల్యేలు కూడా ఆదర్శంగా తీసుకోవాలని నరేందర్ రెడ్డి సూచించారు.

ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ కవ్వంపల్లి అనూరాధ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమానికి యాప్ లో ద్వారా నమోదైన ప్రతి సమస్యపై స్పందిస్తూ పక్కాగా వాటి పరిష్కారానికి పాటుపడతామన్నారు. యాప్ ద్వారా నమోదైన సమస్యలను కేటగిరి వారీగా విభజించి పరిష్కరిస్తామన్నారు.ప్రజలకు సేవ చేయడం తమకు కొత్తేమీ కాదని, అప్పుడూ చేశామని, ఇప్పుడూ చేస్తూనే ఉంటామని, ప్రజల మధ్యనే ఉంటూ వారి కోసం సదా పని చేస్తూనే ఉంటామని ఆమె పేర్కొన్నారు. గతంలో గడప గడపకు కవ్వంపల్లి, పల్లె పల్లెకు కవ్వంపల్లి కార్యక్రమాల ద్వారా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ప్రజలకు చేరువగా, ఇతర పార్టీల వారు తమ కార్యక్రమాలను అనుసరిస్తూ వేరే పేర్లతో ప్రజల ముందుకు వెళ్లారని, ఇప్పుడు కూడా ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని కూడా ఆదర్శంగా తీసుకుని అనుకరించే అవకాశం లేకపోలేదని డాక్టర్ అనూరాధ పేర్కొన్నారు.

**అధికారు హాజరు**

ఎమ్మెల్యే ఆన్ వీల్స్ ప్రారంభ కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు. అధికారుల బృందంలో తిమ్మాపూర్ తహసీల్దార్ విజయ్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి విజయ్ కుమార్, పంచాయతీరాజ్ డీఈ రవి ప్రసాద్, గృహనిర్మాణశాఖ డీఈ గంగాధర్, పంచాయతీ రాజ్ డీఈఈ మంజులత భార్గవి, ఏఈ సురేందర్ రెడ్డి, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ మౌనిక,మండల పంచాయతీ అధికారి సురేందర్, ఏపీవో రాజు, డెప్యూటీ తహసీల్దార్ రాకేశ్,పశు వైద్యాధికారి డాక్టర్ సురేందర్ రెడ్డి, మిషన్ భగీరథ ఏఈ కార్తీక్, ఏవోలు సురేందర్ తదితరులు ఉన్నారు.

తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ఎల్ గౌడ్, ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముఖ్య రత్నాకర్ రెడ్డి, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నందగిరి రవీంద్ర చారి, గోపగోని బసవయ్య గౌడ్, మానకొండూర్, బెజ్జంకి ఇల్లంతకుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మరి ఓదెల యాదవ్, పులి కృష్ణ, ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు పొన్నాల చిరంజీవి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, గోగూరి నర్సింహారెడ్డి, సిరిగిరి రంగారావు, బుధారపు శ్రీనివాస్, ఎస్.కొండల్ రావు,డాక్టర్ పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, పోలు రాము, రమేశ్,మాచర్ల అంజయ్య, గంకిడి లక్ష్మారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి,66 కొమ్మెర రవీందర్ రెడ్డి, డాక్టర్ లక్ష్మణ్, కనకం అశోక్, మడుపు ప్రేమ్ కుమార్, మాడ తిరుపతిరెడ్డి, సాయిరి దేవయ్య,నాంపల్లి తిరుపతి, మొలంగూరు సదానందం తదితరులు పాల్గొన్నారు.

## 10 పాసైన వారు మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలలో అప్లై చేసుకోవాలి

**కోటగిరి (తెలంగాణ వాణి)**

తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల(బాలుర) నిజామాబాద్ జిల్లా కోటగిరి లో 2025 - 26 విద్య సంవత్సరానికి ఇంటర్మీడియట్ ఎంపీసీ మరియు బైపిసి ఇంగ్లీష్ మీడియం మొదటి సంవత్సరంలో అర్హులైన మైనార్టీ మరియు మైనార్టీయేతర అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మొమ్మద్ మోబిన్ తెలిపారు. 2025లో ఉత్తీర్ణులైన ఎస్ఎస్సి విద్యార్థులు అన్ని పని దినాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4-30 గంటల వరకు కళాశాల కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ఏదైనా సందేహం ఉంటే ప్రిన్సిపాల్ మొబైల్ నెంబర్ కు ఫోన్ 9154365020 లేదా 9493040786 కి కాల్ చేయండి లేదా కోటగిరి లోని కళాశాల కార్యాలయాన్ని సందర్శించండి. గమనికబిమొదట దశలో అడ్మిషన్ ప్రారంభించిన తేదీ01-05-25మొదటి దశలో కళాశాలలో దరఖాస్తు స్వీకరణకు చివరి తేదీ 30-06-25 తరగతుల ప్రారంభ తేదీ 02-06-25 కలదు అని తెలియజేశారు

## సమ్మర్ క్యాంపు ని సద్వినియోగం చేసుకోండి- డి ఈ ఓ ఏ. శ్రీనివాసరెడ్డి

**ఆదిలాబాద్, మే : 01 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**




జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఉచిత సైన్స్ వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తూ డిఈఓ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ వేసవి సెలవులలో పిల్లలు టీవీ మరియు సెల్ఫోన్లకు దూరంగా ఉండి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలంటే ఇలాంటి వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది.స్థానిక ప్రభుత్వ డైట్ కాలేజీలో జనవిజ్ఞాన వేదిక ఈరోజు నుండి ఆరవ తేదీ వరకు వారం రోజులు పాటు ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రతి విద్యార్థి తప్పకుండా వినియోగించుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ శిక్షణలో ఫన్ మాథ్స్, ఫన్ సైన్స్, మిరాకిల్ ఎక్స్పోజర్, ఓరిగామి, డ్రాయింగ్ మరియు గుడ్ హ్యాండ్ రైటింగ్ లపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని సభ అధ్యకులు పన్నాల సంజీవ్ రెడ్డి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైట్ వైస్ ప్రిన్సిపల్ కోలా కిరణ్,. ఏ.ఎస్. ఓ. గోవర్ధన్,మాథ్స్ ఫోరం అధ్యక్షులు దిలీప్ రెడ్డి, ఆవుల మహేందర్, రాష్ట్ర కార్యదర్శి నూతుల రవీందర్, ప్రధాన కార్యదర్శి ఉషన్న , శ్రీధర్ బాబు, సంతోష్ కుమార్,ప్రేమ్ కుమార్ గంగన్న, మెస్రం రాజు తదితరులు పాల్గొన్నారు.

## పహల్గమ్ లో ఉగ్ర దాడి హేయమైన చర్య

### తెలంగాణ యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ఘన నివాళి

**నిజామాబాద్ మే 01:(తెలంగాణ వాణి ప్రతినిధి)**



కశ్మీర్ లోని పహల్గమ్ పర్యాటకులపై జరిపిన ఉగ్రదాడిని ఏమైనా చర్యగా తెలంగాణ యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తుందని జిల్లా అధ్యక్షులు రెవ వి జెకర్యా ఆనంద్ అన్నారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని మదర్ తెరిసా విగ్రహం వద్ద పహల్గమ్ మృతులకు కొవ్వొత్తులతో ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది మృతి చెందడం యావత్ ప్రపంచాన్ని కలిసివేసిందన్నారు. దీనిని ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండిస్తున్నాయని దేశ పౌరులందరూ ఐకమత్యంగా ఉగ్ర చర్యను ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం కాశ్మీర్లోని పర్యాటకులకు రక్షణ కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజాస్వామ్యం పై జరిగిన దాడిగా దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అనంతరం దాడిలో మృతి చెందిన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ నివాళి కార్యక్రమంలో రెవ బి జోసెప్, పాస్టర్ యం అహరోన్, రెవ డి అబ్రహం, రెవ ఎలీషా, రెవ సువార్తరాజు,రెవ టీ అబ్రాహాము, యస్ కె హుసేన్, జయ ప్రసాద్, సన్నీ జాన్సన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే దినోత్సవం

**లక్సెట్టిపేట మే 01 (తెలంగాణ వాణి)**

, లక్సెట్టిపేట : కార్మిక వర్గాన్ని కట్టు బానిసత్వానికి గురి చేసే లక్ష్యంతో ఆర్ఎస్ఎస్, బీజేపీ సర్కార్ తెచ్చే లేబర్ కోడ్ల రద్దుకై పోరాడుదాం అని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు దొండ ప్రభాకర్ అన్నారు. గురువారం పట్టణంలోని ఉత్కూర్ చౌరస్తాలో కార్మికులతో కలిసి మే డే ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....చికాగో అమరుల రక్తంతో తడిసి ఎర్రజెండా గా అవతరించింది అన్నారు. కార్మికులను 16 గంటలు పని చేస్తూ కట్టు బానిసలుగా తయారు చేస్తూ నీరంకుశంగా అణచివేస్తున్నందుకు నిరసనగా 1886లో అమెరికాలోని చికాగో నగరంలో పెద్ద ఎత్తున కార్మికులు ర్యాలీ నిర్వహించినారు. అట్టి రాలిపై పోలీసులు జరిపిన కాల్పులలో ఎంతోమంది కార్మికులు వీర మరణం పొందారన్నారు. వారి పోరాట ఫలితంగా ప్రపంచమంతా ఎనిమిది గంటల పని విధానం అమల్లోకి వచ్చిందన్నారు. మోడీ ప్రభుత్వం కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ 44 చట్టాలను నాలుగు కోడు లుగా మారుస్తూ కార్మిక హక్కుల్ని హరిస్తుందనితెలిపారు. దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గమంతా సంగటితమై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక చట్టాలను రక్షించుకొనటానికి సమరశీల పోరాటాలు చేయవలసిన అవసరం ఉందన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీమ్ వర్కర్ల క్రమబద్ధీకరణ కోసం ఉద్యమిస్తామని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని అన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత, పిఎఫ్ , ఈ ఎస్ ఐ , పెన్షన్ తదితర చట్టబద్ధత హక్కులను అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. కార్యక్రమంలో రెడ్డి మల్ల ప్రకాశం, కళ్యాణం రవి, సునీల్, కార్మికులు పాల్గొన్నారు.

## క్షతగాత్రులను పరామర్శించిన సామ రూపేష్ రెడ్డి.

**ఆదిలాబాద్, మే :01 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**

ఇచ్చోడ వద్ద బస్సు లారీ ఢీకొట్టిన ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో బోరాజ్ మండలంలోని మాండగడ గ్రామానికి చెందిన మహిళకు తీవ్ర గాయాలు కాగ స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం రిమ్స్ ఆస్పత్రికి తరలించగా మహిళా పరిస్థితి విషమించి చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి రిమ్స్ ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.కాగా పశువులు అడ్డం రావడంతో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపగా...ప్రమాదంలో ఆటోలో ఉన్న నలుగురు,బస్సులో ఉన్న బోరజ్ మండలం మాండగడ గ్రామానికి చెందిన భీమక్క అనే మహిళ మృతి చెందగా మరొక్కరి పరిస్థితి విషమంగా ఉందన్నారు.పలువురికి గాయాలయ్యాయి.అయితే ఈ ప్రమాద సమయంలో బస్సులో 54 మంది ఉన్నట్లు స్థానికులు తెలిపారు.

## పత్తి విత్తనాల పై సమీక్షా సమావేశం

**ఆదిలాబాద్, మే : 01 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**



గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో వానాకాలానికి సంబందించిన పత్తి విత్తనాల లభ్యత గురించి కంపెనీల వారిగా డిస్ట్రిబ్యూటర్ల వారిగా అడిగి తెలుసుకుని, వ్యవసాయ శాఖకు విత్తనాల లభ్యత గురించి క్రమం తప్పకుండా సమాచారం ఇవ్వాలని సూచించడం జరిగింది. రానున్న వానాకాలానికి పత్తి విత్తనాల లభ్యత విరివిగా ఉందని, ఎటువంటి కొరత లేకుండా ముందస్తుగా కంపెనీల నుండి విత్తన సరఫరా ప్రణాళికను సిద్ధం చేయించి రోజువారి విత్తన లభ్యతను వ్యవసాయశాఖ ద్వార ప్రజలకు సమాచారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వ్యవసాయశాఖ, రెవెన్యూ శాఖ పోలీసు శాఖ సిబ్బంది తమతమ మండల పరిధిలో విత్తన డీలర్లతో సమావేశం ఏర్పాటు చేసి రాబోవు వానాకాలంలో విత్తన లభ్యతా నఖిలీ విత్తనాలను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. అదే విధంగా మండలంలోని ట్రాన్స్పోర్ట్ ఏజన్సీలు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లలో విరివిగా తనిఖీ చేసి ఏదైనా విత్తనాలు బిల్లులు లేకుండా రవాణా చేసినచో కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించడమైనది.ముఖ్యంగా, వ్యవసాయ అధికారులు ,వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామాల వారిగా షెడ్యూల్ తయారుచేసి రైతులకు విత్తన కొనుగోలులో తీసుకోవలసిన జాగ్రత్తల పైన నఖిలీ విత్తనాలను గుర్తించడంలో అవగాహణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగింది. అదే విధంగా గత సంవత్సరం మాదిరిగా రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులను గోదాములలో పటిష్ట నిఘా ఏర్పరచి ఎలాంటి బ్లాక్ మార్కెట్కు పత్తి విత్తనాలు తరలకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది.

మన జిల్లాలో ఈ సంవత్సరం 4,40,000 ఎకరాలలో పత్తి పండించవచ్చని అంచనా వేయడం జరిగింది. ఇందుకు గాను 11,00,000 విత్తన ప్యాకెట్లు వివిధ కంపెనీల హైబ్రిడ్లు అవసరం కాగా, కంపెనీలు 21,60,000 ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరుగుతుంది కనుక ఈ సంవత్సరం పత్తి విత్తనాలు విరివిగా అందుబాటులో ఉంటాయి. వ్యవసాయశాఖ ఇట్టి విషయాన్ని రైతుల్లో తెలియజేయాలని తెలపడం జరిగింది.

ఈ సమావేశంలో,అడిషనల్ కలెక్టర్ శ్యామల దేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ సలోని ఛబ్రా, ఆర్. డి. ఓ. వినోద్ కుమార్, డి. ఎస్. పి. జీవన్ రెడ్డి, డి. ఎస్. పి. ఐబీ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయాధికారి శ్రీధరస్వామి, జిల్లాలోని ఏ. డి. ఏ.లు, తహసిల్దార్ వ్యవసాయాధికారులు పాల్గొన్నారు .

## సాంఘిక సంక్షేమ గురుకులంలో పది ప్రభంజనం

**ఎల్లారెడ్డి మే01 తెలంగాణ వాణి ప్రతినిధి**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల, మహేశ్వరం లోని బాలికలు బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించారు. నిరుపేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన బాలికలయినా చదువులో మాత్రం ఎక్కడా వెనుకబడకుండా ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ ఈమని శ్రీలక్ష్మి తెలిపారు. 76 మంది బాలికలు పరీక్షలకు హాజరవ్వగా 74 మంది బాలికలు ఉత్తీర్ణత సాధించారు. 97.3% సాధించారు. ఎన్. స్నేహ 558/600 మార్కులు పొంది కళాశాల ప్రధమ స్థాయిని సాధించింది. వి. మైథిలి 547/600 మార్కులు పొంది రెండవ స్థానాన్ని పొందింది. 500 మార్కులు కంటే ఎక్కువ సాధించిన వారు 16 మంది బాలికలు ఉన్నారని మహేశ్వరం ప్రిన్సిపాల్ ఈ మని శ్రీ లక్ష్మి ఆనందాతిరేకాలను వ్యక్తం చేశారు.ఇంతటి ఘనత సాధించడానికి ముఖ్య కారకులు ఉపాధ్యాయులు, విద్యార్థులే. వారి వలనే ఇంతటి గొప్ప ఫలితాలు సాధించామన్నారు.

## రాజ్యాంగం కల్పించిన కార్మిక వర్గ హక్కులను కాలరాస్తున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం

### బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్

నిజామాబాద్ మే 01:(తెలంగాణ వాణి ప్రతినిధి)



అంతర్జాతీయ శ్రామిక వర్గ మేడే దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోబహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో ఆ యూనియన్ నాయకులు నగరంలో 26 చోట్ల జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.ముందుగా సుభాష్ నగర్ లో గల బహుజన కమ్యూనిస్టు (బిఎల్ పి) జిల్లా కార్యాలయం వద్ద సుత్తి కొడవలి అశోక చక్రంతో కూడిన పార్టీ జెండాను , మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద జరిగిన బిఎల్ టీయూ కార్మిక జెండాను దండి వెంకట్ ఆవిష్కరించారు . శివాజీ నగర్ లో గల బహుళజన బీడీ కార్మిక సంఘం కార్యాలయం వద్ద బిఎల్ టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ సిద్ది రాములు, పూలే అంబేద్కర్ నగర్ కాలనీలో బహుజన కమ్యూనిస్టు పార్టీ జెండాను బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత ఆవిష్కరించారు.నగరం లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాల అనంతరం శివాజీ నగర్ లో జరిగిన మేడే బహిరంగ సభలో దండి వెంకట్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక 4 కోడ్ లు తెచ్చి భారత బహుజన కార్మిక వర్గాన్ని కార్పోరేట్ కంపెనీలకు కట్టుబానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నందని కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలకు వ్యతిరేకంగా బహుజన శ్రామిక వర్గం పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. బిఎల్ టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ సిద్ది రాములు మాట్లాడుతూ బీడీ పరిశ్రమపై కేంద్ర ప్రభుత్వం విధించిన ఆంక్షల వల్ల పరిశ్రమ సంక్షోభంతో దేశవ్యాప్తంగా పరిశ్రమపై ఆధారపడిన 10 కోట్ల మంది బీడీ కార్మికులు ఉపాధి అవకాశాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.సబ్బని లత మాట్లాడుతూ బీడీ పరిశ్రమపై ఆధారపడిన కార్మికులు 90% బహుజన శ్రామిక వర్గ మహిళలేన మహిళల అభివృద్ధి కోసం పాటుడుతున్నామని ప్రగల్భాలు పలికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా కార్మికుల శ్రమ దోపిడికి పాల్పడే పెట్టుబడిదారలకు వత్తాసు పలుకుతున్నారని ఆమె విమర్శించారు.ఈ కార్యక్రమంలో బిఎల్ టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు టి.రాజ్ కుమార్, నగర అధ్యక్ష, కార్యదర్శులు అనిల్ కుమార్, గంగా శంకర్వాటర్ సెక్షన్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రాహుల్, హరిష్, శానిటేషన్ జవాన్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కె. వెంకట్ స్వామి, ప్రవీణ్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు నవీన్, ఎల్లయ్య బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీనియర్ నాయకులు ఆర్. మురళి, శ్రీశైలం, వసంత్, మోహన్ గౌడ్, అబ్బాపూర్ సాయిలు , బీడీ కార్మిక సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడ్స్ రద్దుకై మేడే స్ఫూర్తి తో ఉద్యమిద్దాం

## సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్

**నిజామాబాద్ మే 01:(తెలంగాణ వాణి ప్రతినిధి)**



8 గంటల పని విధానం కై కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడ్స్ రద్దుకై మేడే స్ఫూర్తి తో ఉద్యమిద్దామని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ అన్నారు.గురువారం నిజామాబాద్ సిఐటియు జిల్లా కార్యాలయంలో ఘనంగా సిఐటియు మేడే జెండా ఆవిష్కరణ సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ ఆవిష్కరించారు అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ రమేష్ బాబు అమరవీరులకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ మాట్లాడుతూ 8 గంటల పని విధానం పోరాడి సాధించారని మళ్ళీ 12 గంటలు పని విధానం తీసుకొస్తే కార్మికోద్యము తీవ్రతరం చేస్తామని , మరోవైపు కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడ్స్ కార్పొరేట్ యాజమాన్యాలకి అనుకూలంగా మోడీ ప్రభుత్వం తీసుకురావడం దుర్మార్గమని లేబర్ కోడ్స్ తక్షణమే రద్దు చేయాలని మేడే స్ఫూర్తితో కార్మికులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక చరిత్రలో 1886 చికాగోలోని కార్మిక తిరుగుబాటు ఉద్యమం కార్మిక ఉద్యమాన్ని మలుపుతిప్పిందని 12 గంటల పని విధానాన్ని కీ వ్యతిరేకంగా అమెరికా చికాగో నగరంలో పోరాడి... 8 గంటల పని దినాలు సాధించుకున్న ఘన చరిత్ర కార్మికులకు ఉందన్నారు. మోడీ ప్రభుత్వం చరిత్ర తెలుసుకోకుండా కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ ఐఎల్ఓ వారంలో ఐదు రోజులు ఏడు గంటలు చొప్పున పని చేయాలని తీర్మానించిందని కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యాజమాన్యాల లాభాల కోసం దీనిని అమలు చేయడం విఫలమయ్యారన్నారని దుయ్యబట్టారు.లేబర్ కోట్లు అమల్లోకి రాకుండానే పిఎఫ్, ఈఎస్ఐ బోనస్ జీతం లాంటి చెల్లించకపోయిన యాజమానియాలకు శిక్షలు లేవని తనిఖీలు లేవని భద్రత ప్రమాణాలు పాటించని కార్మిక ప్రాణాలు పోతున్న కనీసం కేసులు లేవని యూనియన్ ఫిర్యాదుతో గతంలో లేబర్ ఆఫీసర్ల తనిఖీలు ఉండేవని నేడు యాజమాన్యాలకి అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడంతో యాజమాన్యాలకు కొమ్ములు వచ్చాయన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో పెట్టుబడుదారులకు పాలకులు భజన చేస్తున్నారని ఎద్దేవా చేశారు... మేడే కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులకు సిఐటియు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో. ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసరాజ్ సిఐటియు జిల్లా కోశాధికారి స్వర్ణ, ఆశ యూనియన్ జిల్లా నాయకులు రేణుక సుకన్య నగేష్ గంగాధర్ మురళీధర్ మహేష్ ఆటో యూనియన్ నాయకులు కటారి రాములు రఫీక్ కృష్ణ బార్దాన్ యూనియన్ నాయకులు రాములు, అబ్దుల్ సాయిలు , ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విగ్నేష్, దినేష్, ఆజాద్ అంగన్వాడి నాయకులు సందీప విజయ తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్తంగా కులగణన కాంగ్రెస్ విజయమే

## కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్

మెదక్ : మే 01 (తెలంగాణ వాణి ప్రతినిధి)



దేశ వ్యాప్తంగా జరిగే జనగణనతో పాటు కులగణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం కాంగ్రెస్ పార్టీ విజయమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారుతెలంగాణలో కులగణనను చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచి దేశవ్యాప్తంగా కులగణనకు బాటలు వేసినందుకు గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జుబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో కలిసి పూల బొకే అందించి ధన్యవాదాలు తెలిపారుఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలని సదుద్దేశంతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీసీ కుల గణన కోసం గొంతు ఎత్తాడని వివరించారు రాహుల్ గాంధీ సూచనల మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో కులగణన చేపట్టడంతో పాటు అసెంబ్లీలో తీర్మానం చేసి దేశానికి దిశా నిర్దేశం చేస్తూ దారి చూపాడని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ దేశానికి దిక్సూచిగా నిలిచిందని కొనియాడారు రేవంత్ రెడ్డి చొరవతోనే కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జన గణనతో పాటు కులగణన కోసం నిర్ణయం తీసుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు జనగణన తో పాటు కుల గణన చేస్తామని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడానికి స్వాగతిస్తున్నామన్నారు తెలంగాణలో కులగణన చేపట్టిన విధానంలోనే దేశవ్యాప్తంగా చేపట్టాలని విజ్ఞప్తి చేశారుఇందిరమ్మ తరహాలో తెలంగాణలో పాలనను కొనసాగిస్తూ అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలను యావద్దేశమే గర్విస్తుందన్నారుబీసీ కుల గణన చేపట్టి అసెంబ్లీ లో బీసీ రిజర్వేషన్లు బిల్లు పెట్టి చరిత్రాత్మక నిర్ణయం తీసుకుని దేశవ్యాప్తంగా కుల గణన జరిగేట్లు చర్చ తీసుకుని వచ్చి అనుకున్నది సాధించిన రేవంత్ కు బీసీ వర్గాలు ఋణపడి ఉంటాయన్నారు బీసీ వర్గాల తరపున ముఖ్యమంత్రి రేవంత్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం.

కొమురవెల్లి మే1 (తెలంగాణ వాణి ప్రతినిధి)



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కొమురవెల్లి మండల కేంద్రం లో భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా జన గణనతోపాటు బీసీ కులగణన గురించి సంచలనాత్మకమైన నిర్ణయం తీసుకున్నందున ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొమురవెల్లి గ్రామ బూత్ అధ్యక్షులు స్వాములపల్లి బిక్షపతి బిజెపి సీనియర్ నాయకులు కుడి కుడి మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శి ఎక్కల్ దేవి, మధు మండల ఉపాధ్యక్షులు మద్దికుంట కరుణాకర్, యువ మోర్చా మండల అధ్యక్షుడు సానాది కరుణాకర్, బిజెపి నాయకులు పబ్బోజు రాజు చారి,పిన్నింటి ముకుందా రెడ్డి, ఎక్కల దేవి శ్రీనివాస్, తలారి నాగరాజు, ఆకుల పాండు,తిగుళ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.ద

## పాఠశాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు శాలువాలతో సన్మానం!

రాజపేట: మే 1(తెలంగాణ వాణి విలేకరి)




రాజాపేట మండలంలోని జాల గ్రామంలో సెంట్ జెకారియా పాఠశాల పది పరీక్ష ఫలితాల్లో ప్రభంజనం సృష్టించింది. వందకు వందశాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు పాఠశాలలో మొదటి స్థానంలో ఉప్పరి దివ్యకి 509 మార్కులు రెండవ స్థానంలో ఆకులనందు 500 మార్కులు వచ్చాయి. 400 మార్కులు పైగా 10 మందికి రావడం జరిగింది. విద్యార్థులు 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు ఉపాధ్యాయ బృందం కృషి అమోఘం అనినాణ్యమైన బోధన అందించడంతో పాటు ఉత్తమ ఫలితాల దిశగా పాఠశాల నిలిచిందనీ సెయింట్ జెకారియస్ హై స్కూల్ కౌంట్ సంస్థ అధినేత బిషప్ జాన్ గొల్లపల్లి డైరెక్టర్ డెక్టర్ తిమోతి జాన్ గొల్లపల్లి అభినందించడంతో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఉత్తమ మార్కులు సాధించిన మొదటి,రెండవ స్థానాల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులను శాలువలతో సన్మానించారు.

## ఊరు..వాడ ఎర్ర జెండా రెపరెప

జగిత్యాల: మే 01,(తెలంగాణ వాణి ప్రతినిధి)



జగిత్యాల జిల్లాలో గురువారం నాడు 139వ మేడే ఉత్సవాలను కార్మికులు ఉత్సాహంగా జరుపుకున్నారు. వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన కూడలతోపాటు వ్యవసాయ మార్కెట్ ఆవరణలలో మేడే వేడుకలను కార్మికులు కర్షకులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని ఎర్రజెండాలను ఎగురవేసి, కార్మికులందరికి 139వ మేడే శుభాకాంక్షలు తెలిపారు. మేడే కార్యక్రమం ప్రపంచ వ్యాప్తంగా కార్మికులందరూ జరుపుకునే కార్యక్రమం కార్మిక సంఘాల నాయకులు ఉద్ఘాటించారు.ఎందరో కార్మికుల త్యాగల ఫలితంగా మనకు 44 కార్మిక చట్టాలు అమలులోకి వస్తే ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం వాటిని రద్దు చేసి కేవలం నాలుగు కార్మిక చట్టాలను అమలు చేయడంపై కార్మిక సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.పూర్వ చట్టాల అమలుకై దేశ వ్యాప్తంగా జరిగే కార్మికుల ధర్నాలను విజయవంతం చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి 44 చట్టాలను అమలుపరిచే వరకు కార్మిక సంఘాలతో నిరంతరం ధర్నాలు నిరసన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని కార్మిక నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఏశమేని గణేష్ సంఘం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎండి ఉస్మాన్, పొన్నాల ఎల్లేశ్,జనగాం రమేశ్,మాతంగి శ్రావణ్,చౌదరి శివకుమార్, కాతా వినయ్, మరంపల్లి రాజు,మహమ్మద్ హాఫీజ్, ఒడ్నాల రాకేశ్, జనగాం నర్సింహులు,ముజ్జు,ప్రశాంత్,భజరంగ్,దేవేందర్,రామచంద్రం, లంక రిషికేశ్, మహంకలి రాజు,మాధవ్, కొడిచేర్ల దేవరాజం, కాత సంజీవ్, తిరుపతి, తుడి నాగరాజు,జమీల్,చిట్యాల శ్యామ్ పాల్గొన్నారు.

## ఆగ్రో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వయో వృద్దులకు పండ్ల పంపిణీ

దేవరకొండ మే 1(తెలంగాణ వాణి ప్రతినిధి)

దేవరకొండ ఆగ్రో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్మికుల దినోత్సవ సందర్భంగా దేవరకొండ పట్టణం లోని మహాలక్ష్మి మహిళా మండలి వయో వృద్ధ స్త్రీల వసతి గృహం లో ఉన్న వృద్దులకు అరటిపండ్లు మరియు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆగ్రో వెల్ఫేర్ అసోసియేష గౌ రవ అధ్యక్షులు జాఫర్,వెంకన్న,అధ్యక్షులు షేక్ జావీద్,ఉపాధ్యక్షులుయాకా స్వామి,మోహనరెడ్డి, వెంకటేష్,శంకర్,రాము,నరేష్,అశోకచక్రవర్తి, భాను,పాషా మరియు ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పుమడుగు సహకార సంఘం కార్యదర్శి పై వేటు.

జగిత్యాల: మే 01 (తెలంగాణ వాణి ప్రతినిధి)

ధాన్యం కొనుగోళ్లలో అంశం లో నిర్లక్షంగా వ్యవహరిస్తున్న రాయికల్ మండలం ఉప్పు మడుగు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి తిరుపతి ని సస్పెండ్ చేస్తూ జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ గురువారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సంఘం పాలక వర్గానికి ఆయన ఆదేశాలు జారీచేశారు. ఉప్పుమడుగు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించకపోవడం తో పాటు ధాన్యం కొనుగోళు కు సంబంధించి హమాలీలను ఏర్పాటు చేయకపోవడం తో వీరాపుర్ రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యం లో వీరాపుర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్,రాయికల్ తహసీల్దార్ ఖయ్యూం,డి టీ గణేశ్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ సాయి కుమార్ లు గురువారం సందర్శించి ధాన్యం కొనుగోళ్లు చేపడతామని తెలిపారు.

## సత్య సాయిబాబా సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

భువనగిరి: మే 1(తెలంగాణ వాణి విలేకరి)

సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా భువనగిరి సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం భువనగిరి బస్టాండ్ లో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ పాల్గొని మాట్లాడారు. మజ్జిగ శరీరంలోని వేడిని తగ్గిస్తుందని జీర్ణవ్యవస్థ కు మేలు చేసే బ్యాక్టీరియాను ఉత్పత్తి చేస్తుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ ఎండాకాలం లో తప్పనిసరిగా మజ్జిగను తీసుకోవాలని ఆయన కోరారు. మజ్జిగ తాగడం వల్ల ఎసిడిటీ గ్యాస్,అల్సర్ గుండెల్లో మంట తదితర సమస్యలకు ఉపశమనం కలుగుతుందని,అలాగే రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఆయన అన్నారు. భువనగిరి సత్యసాయి సేవా సమితి సభ్యులు ప్రజలకు ప్రయాణికులకు అందించే సేవలు చాలా గొప్పవని సమితి సభ్యులను అభినందించారు. ఈ గురువారం మజ్జిగ దాత చొల్లేటి లక్ష్మి నరసింహ రావు వీరు నాగేందర్ విఫణి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు సోమ కృష్ణమూర్తి కట్టా మహేష్ ఆర్టీసీ స్టేషన్ మేనేజర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేకొండలో ఘనంగా మే డే వేడుకలు

చిగురుమామిడి మే 01 ( తెలంగాణ వాణి విలేఖరి )



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం, రేకొండ గ్రామంలో ఏఐటియుసి హమాలి సంఘమ్ కార్మిక అధ్యక్షులు బోయిని సంజీవ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి బస్టాండ్ కూడలి లో, ఉన్న జెండా ఎగురవేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బోయినిఅశోక్, చాడా శ్రీధర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రపంచ కార్మికులను ఉత్తేజపరిచి శ్రమ దోపిడీకి పెట్టుబడి విధానానికి వ్యతిరేకంగా చికాగో నగరంలో శ్రామిక హక్కుల కోసం ఉద్యమించి కాల్పుల్లో ఎందరో అమరులైనారు. శ్రామిక వర్గము కండలు కరిగించి, రక్తాన్ని చిందించి, శ్రమ శక్తితో దేశ సంపాదను సృష్టించినారు అని వారు తెలిపారు. 24 గంటలు పని దినాలు ఉంటే, 8 గంటల పని దినాలు వుండాలని పోరాడిన కార్మికులు, తుపాకీ తూటాలకు బలి అయిన కార్మికులకు, వందనాలు తెలిపిన నాయకులు. ఈ కార్యక్రమంలో హమాలి సంఘం అధ్యక్షుడు బోయినీ సంజీవ్, సిపిఐ జిల్లా నాయకులు బోయిని అశోక్, సహకార సంఘం డైరెక్టర్ చాడా శ్రీధర్ రెడ్డి, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బోయిని పటేల్, యాదవ సంఘం అధ్యక్షులు చందవేని స్వామి, నీల వెంకన్న, చంచల సంజీవ్, బోయిని లక్ష్మయ్య, బోయిని పోచయ్య, బోయిని కొండయ్య, కుమారస్వామి, రాజు, విజయ్ , ప్రభాకర్ దుడ్డల తిరుపతి, మైలారపు శ్రీనివాస్ , బోయిని అంజయ్య, శ్రీనివాస్ కొడముంజ సంపత్ , మంద రఘు, పందిపెల్లి తిరుపతి,హమాలి సంఘ నాయకులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో కుల గణన హర్షనీయం



### మాజీ మంత్రి జీవన్ రెడ్డి..

జగిత్యాల: మే 01,(తెలంగాణ వాణి ప్రతినిధి)

జాతీయస్థాయిలో చేపట్టే కుల గణన ను స్వాగతిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు.గురువారం జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ నుండి మాజీ మంత్రి తాటి పర్తి జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తహసీల్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.రాహుల్ గాంధీ గత ఎన్నికల ప్రణాళికలో కుల గణన చేపడుతామని హామీ ఇవ్వడం తోపాటు కుల గణన చేపట్టాలనే రాహుల్ గాంధీ డిమాండ్ కు కేంద్ర ప్రభుత్వం తలొగ్గి కుల గణన చేపడుతామని ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు.అనంతరం తహసీల్ చౌరస్తాలో ఏ ఐ సీ సీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, పీ సీ సీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ల చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ కుల గణన తోనే ఆర్థికంగా, సామాజికంగా వెనకబడిన వారికి జనాభా వివరాలు వెల్లడవుతాయన్నారు.జనాభా లెక్కల తో పాటు కుల గణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ మేరకు జాతీయస్థాయిలో నరేంద్ర మోడీ విధి లేని పరిస్థితుల్లో కులగన చేపట్టాలని ముందుకు రావడానికి ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు.ప్రభుత్వ రాయితీ పొందే పరిశ్రమల్లో సైతం రిజర్వేషన్లు అమలు చేయాలని రాహుల్ గాంధీ సంకల్పించి కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారని జీవన్ రెడ్డి అన్నారు. కులగననతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని,దేశంలో మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రం కులగణన చేపట్టి ఆదర్శంగా నిలిచిన మాదిరిగానే, రిజర్వేషన్లుసైతం అమలు చేసి ఆదర్శంగా నిలువాలని జీవన్ రెడ్డి కోరారు. అనంతరం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మేడే సందర్భంగా జెండా ఎగరవేసిన మాజీ వైస్ ఎంపీపీ.

హుస్నాబాద్ మే1 (తెలంగాణ వాణి ఆర్ సి)



మే డే కార్మిక దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ మండలం గాంధీనగర్ గ్రామంలో, హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి సింగిరెడ్డి అమరుల భవన్ వద్ద మే డే జెండా ఎగురవేసిన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జాగీర్ సత్యనారాయణ, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కొయ్యడ కొమురయ్య,ఎగ్గోజు సుదర్శన్ చారి,గూడ పద్మ,సిపిఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి,పోదిల కుమారస్వామి,కాల్వల ఎల్లయ్య,వంగోజు భాస్కరాచారి,పొదిల కనకస్వామి,ఎండి అక్బర్,గడిపె మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వం

కోటగిరి (తెలంగాణ వాణి)

మండల కేంద్రంలో సిపిఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా 139 మేడే కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది కోటగిరి బస్టాండ్ అవర్ణలో ఎర్ర తోరణాలతో కార్మికులు పండగ ఘనంగా నిర్వహించడం జరిగింది అనంతరం సిపిఐ పార్టీ జెండాను సిపిఐ మండల కార్యదర్శి ఏ విట్టల్ గౌడ్ ఆవిష్కరించడం జరిగింది మరియు ఏఐటీయూసీ జెండాను ఏఐటీయూసీ మండల అధ్యక్షులు నల్లగంగాధర్ ఆవిష్కరించడం జరిగింది తెలంగాణ రాష్ట్ర గీత పనివాళ్ల సంఘం జెండాను మండల అధ్యక్షులు బి వెంకట్ గౌడ్ ఆవిష్కరించడం జరిగింది కార్మికులు టపాసులు కాలుస్తూ సీట్లు పంచుకోవడం మేడే వర్థిల్లాలి ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని నినాదాలతో హొరెత్తింది అనంతరం నల్ల గంగాధర్ అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది ఈ సభను ఉద్దేశిస్తూ ఐ జర్మన్లు పుట్టిన మార్క్స్ పెట్టుబడి దాని వ్యవస్థలు వ్యతిరేకించి కార్మిక వర్గం కోసం పోరాడారు అని భారత దేశంలో ఎర్రజెండాలు గుండెకు అడ్డుకున్నాయి కానీ ఈ దేశంలో పుట్టి ఈ దేశాన్ని కార్మిక వర్గం సంక్షేమం కోసం పార్టీని స్థాపించి వారి హక్కుల కోసం అహర్నిశలు పోరాడి చట్టాలను రూపొందించి వారి జీవితాల్లో వెలుగులు నింపి యాజమాన్యం తప్పు చేస్తే కార్మిక వర్గ సమ్మె చేసి అన్యాయాలను ప్రశ్నించి వారు హక్కులను పొందే విధంగా సమ్మె హక్కును కల్పించిన మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సి పి ఐ మండల కార్యదర్శి ఏ విట్టల్ గౌడ్ మాట్లాడుతూ ముందుగా కార్మిక వర్గానికి మేడే శుభాకాంక్షలు తెలపడం జరిగింది కార్మికులకు యంత్రాలుగా కాకుండా మనుషులుగా గుర్తించాలని కార్మికులకు ఎనిమిది గంటల పని 8 గంటల విశ్రాంతి ఎనిమిది గంటల వినోదం కల్పించాలని సమానమైన పనికి సమానమైన వేతనం ఇవ్వాలని 1886లో మే 1న పోరాడి హక్కులు సాధించుకున్న సందర్భంగా స్ఫూర్తితోనే మేడే నిర్వహిస్తారని అన్నారు ప్రస్తుతం కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధాలను అవలంబిస్తుందని కార్మిక వర్గం కోసం కార్మిక సంక్షేమం కోసం కార్మిక బోర్డు ఎందుకు నిర్వహించలేదని అన్నారు కొత్తపల్లి సహకార సంఘం చైర్మన్ డాక్టర్ సునీల్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడే పార్టీలు ఎర్రజెండా పార్టీ ఒకటేనని అన్నారు మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం ఒకటిగా ఉండి ముందుకు పోరాడాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు దూదు నాయక్, మేదరి శివ, సున్నం శరత్, నీలి శంకర్, ప్రింటర్స్ ఎలక్ట్రికల్స్ అన్వర్, ఇమ్రాన్, హమాలి యూనియన్ నాయకులు పవన్, సంజు, బద్రీనాథ్, మేకల సాయిలు, సిపిఐ నాయకులు రాజు, వీరేశం, నీలి దత్తు తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు జై భీమ్ జై భారత్ పాదయాత్ర కు అపూర్వ స్పందన!

### నరేష్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు

రాజపేట: మే 1(తెలంగాణ వాణి విలేకరి)




మండలంలోని కాల్వపల్లి గ్రామ ప్రజలు గ్రామ శాఖ అధ్యక్షులు గ్రామం లో తిరుగుతూ నినాదాలు చేశారు. ఫ్లైల్గాం అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు పాకిస్తాన్ డౌన్ డౌన్ అని నినాదాలు చేశారు ప్రధాని నరేంద్ర మోడీ భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి బాపూజీ ని పార్లమెంట్ సాక్షిగా అవమానించడం బిజెపి ప్రభుత్వానికి మాయని మచ్చగా మిగిలిపోతుందని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఇంజ నరేష్ అన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చడం ఎవరి తరం కాదని మార్చాలని ప్రయత్నిస్తే దేశ ప్రజలు ఊరుకోరని ఇంజ నరేష్ ఎద్దేవా చేశారు. ముందు దేశానికి సైనిక బలగం పెంచాలని ఆర్మీ రిక్రూట్మెంట్ వేగవంతం చేయాలని ఇంజ నరేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల పార్టీ అధ్యక్షులు నవల మహేందర్ గౌడ్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గ్రామ శాఖ అధ్యక్షులు కాకల్ల శ్రీకాంత్ నెమలి కేదారి గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిరివేరు బాలరాజు విట్టల్ నాయక్ మరియు కాల్వపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దేశానికి ఆరోగ్యమైన యువతనే రక్ష

**డ్రగ్స్ నీ నిర్మూలిద్దాం దేశాన్ని కాపాడుకుందాం**

**ఎంఎల్సి వాణి దేవి**



**సైదాపూర్: మే:1 (తెలంగాణ వాణి విలేకరి )**

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని పలు గ్రామాలలో డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్రలో భాగంగా మొదటి రోజు గురువారం మండలంలోని వెన్నంపల్లి,లస్మన్నపల్లి, సోమారం,బూడిదపల్లి, ఆరెపల్లి,ఎక్లాస్పూర్, లింగాల దుద్దెనపల్లి,గ్రామాలలో డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్ర స్వశక్తి మహిళలతో ర్యాలీలతో కొనసాగింది.దుద్దెనపల్లిలో జరిగిన డ్రగ్స్ అవగాహన సభలో ఎంఎల్సి వాణి దేవి పాల్గొని ప్రసంగించారు.స్వామి వివేకానంద పేర్కొన్నట్లుగా ఆరోగ్యమైనటువంటి యువతనే దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉన్నదని,దేశ స్వాతంత్రం కోసం భగత్ సింగ్,రాజుగుర్, సుఖదేవ్ లాంటి యువతను నేటి యువత ఆదర్శంగా తీసుకుని స్వంతంగా ఎదుగుతూ దేశ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని పేర్కొన్నారు.యువత మత్తుకు మద్యానికి ఇతర చెడు వ్యసనాలకు బానిసలై అర్ధాంతరంగా చనిపోవడం, రాను రాను దేశంలో యువత యొక్క సంఖ్య గణనీయంగా తగ్గే ప్రమాదము ఉందని విచారం వ్యక్తం చేశారు. యువత లేని దేశం వృద్ధాప్యంతో ఉన్న ముసలి వాళ్ళ తో శత్రుదేశాలకు ఒక అవకాశం కల్పించిన వాళ్ళం అవుతామని,చాకలి ఐలమ్మ, సమ్మక్క సారక్క వారసులమైన మహిళలమే మన పిల్లలను చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా డ్రగ్స్ లాంటి మత్తు మహమ్మారిని మన గ్రామాల్లోకి రాకుండా పోరాటం చేసి యువతను కాపాడి,దేశం యొక్క సమగ్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని మన మహిళ లోకాన్ని కోరుచున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం చెన్నబోయిన కుమారస్వామి, జేఏసీ హుస్నాబాద్ నియోజకవర్గ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి,జెఎసి కోఆర్డినేటర్ డ్యాగల సారయ్య, ఏపీఎం చెన్నబోయిన కుమారస్వామి,ఎదులాపురం తిరుపతి,అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్,ఎమ్మార్పీస్ నాయకులు మాట్ల వెంకటస్వామి మాదిగ,మాజీ ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి,పాక్స్ చైర్మన్ లు బిళ్ళ వెంకటరెడ్డి,కొత్త తిరుపతి రెడ్డి,మాజీ సర్పంచులు సోమారపు రాజయ్య,కొత్త రాజిరెడ్డి,తాటిపల్లి యుగేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ మట్టెల రవీందర్,సంతోషి మాత మండల సమాఖ్య అధ్యక్షురాలు సమ్ము రజిత, జేఏసీ బీమదేవరపల్లి మండల మహిళ నాయకురాలు గాండ్ల పద్మ,ముదిరాజ్ జిల్లా ఉపాధ్యక్షులు పైసరు కుమారస్వామి,బిసి సంఘం నాయకులు వేముల జగదీష్,పెట్టం కుమారస్వామి,తాళ్ల పెల్లి ఆశీర్వాదం,తాళ్ల పెల్లి ప్రభాకర్,ఆడేపు రాజేందర్,హరీష్,వీరన్న,సీసీ లు అనపురం రమేశ్,ఆర్ పర్శరాములు,విఓఏ లు జుబేదా,శ్రీలత,సరిత,రమ, యదలక్ష్మి,హేమలత,హైమావతి,సునిత,వి ఓ అధ్యక్షులు రజిత,రాజ్యలక్ష్మి,కీర్తన,ఫౌజియ,మానస,స్వశక్తి సంఘాల లీడర్లు,సభ్యులు గ్రామస్థులు,పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో ఘనంగా మేడే ఉత్సవాలు.

**ఇబ్రహీంపట్నం మే1 (తెలంగాణ వాణి విలేకరి)**



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో ఘనంగా మేడే ఉత్సవాలు నిర్వహించారు మండలంలోని గోధుర్ ఇబ్రహీంపట్నం లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎండి ముక్రం మాట్లాడుతూ మేడే అంటే చికాగో కార్మికుల రక్తపు చరిత్ర, ప్రపంచ శ్రామిక వర్గం పాలకవర్గమైన పెట్టుబడుదారులపై చేసిన తిరుగుబాటు రక్తపు చరిత శ్రామిక వర్గంలో ఆత్మవిశ్వాసాన్ని నింపిన అమరత్వపు చరిత్ర, ఇది పండుగ కాదు, చికాగోలో జరిగిన శ్రామిక వర్గ హక్కులకై జరిగిన తిరుగుబాటు స్ఫూర్తి చరిత్ర , మొత్తము మానవ సమాజానికి నాగరికతను నేర్పిన శ్రమజీవుల ఉత్పత్తి రక్త మాంసాల చరిత్ర శ్రామిక వర్గం స్ఫూర్తి పొందడం ద్వారా ఈ పెట్టుబడిదారీ సమాజాన్ని కూల్చివేసి ఒక వ్యక్తి మరో వ్యక్తిని దోచుకోలేని పరిస్థితులు లేని సమాజాన్ని అలాగే నూతన మానవీయ మానవుని తయారు చేయడానికి అంకితమయ్య రోజు ఇది ప్రతిజ్ఞ రోజు అదే మన మే డే మన డే శ్రామిక వర్గ డే అనిఅన్నారు.

## మేడే సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ కార్పొరేటర్ సాయిబాబా

**హైదరాబాద్/ శేరిలింగంపల్లి మే 01 (తెలంగాణ వాణి విలేఖరి)**



కార్మికులదినోత్సవంసందర్భంగా రాయదుర్గం లోని వైకుంఠ మహా ప్రస్థానం లో పనిచేసేవారందరికీ శాలువాతో సత్కరించి కార్మికుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా కార్యక్రమంలో భాగంగామహా ప్రస్థానంలో పనిచేసేవారందరికీబహుమతులను స్వీట్ బాక్స్ లను అందజేశారు అనంతరం సాయిబాబా మాట్లాడుతూప్రతి మనిషిఆఖరి మజిలీచావు అట్టి ఆఖరిగమ్యంలో మీరంతాఅందించే సేవలు ఆదర్శప్రాయంఅతి ముఖ్యంగాకరోనా సమయంలోమహా ప్రస్థానం సిబ్బంది అందించిన సేవలనుఎప్పటికి మర్చిపోలేము ఒకమనిషి చనిపోతేసొంత కుటుంబికులే రాలేనిరోజుల్లోమీరే అన్నిఅయ్యి అంత్యక్రియలు చేయడంఎంతో ఆదర్శంమీరు అందించేసేవలకు మేముమా తృప్తి కొరకుఅందిస్తున్న ఈచిన్న కానుకభవిష్యత్తులో ఏవరికి ఏఅవసరం వచ్చినా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియజేసారు ఈకార్యక్రమంలో మహాప్రస్థానం మేనేజర్ రాజ్ కుమార్ మహా ప్రస్థానం సిబ్బంది నాయకులు అంజమ్మ, దారుగుపల్లి నరేష్ రమేష్ గౌడ్ శామ్లెట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## 139వ కార్మిక దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ!

రాజపేట: మే1(తెలంగాణ వాణి విలేకరి)

మండల కేంద్రంలో139వ కార్మిక దినోత్సవం సందర్భంగా అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు బురుగు స్వప్న సిఐటి జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కార్మికులు మండల అధ్యక్షుడు శాగ అశోక్ నీల మహేశ్ అంగన్వాడీ టీచర్లు పద్మ బాగ్యలక్ష్మి బులక్షీ దేవిక మాధవి రజిత అంగన్వాడీ అయలు పద్మ లలిత కార్యక్రమంలో పాల్గొన్నారు. గత ఐసీడి ఎస్ స్థాపించి 50 సంవత్సరాలైనా ఎండాకాలం సెలవులు అంగన్వాడీ టీచర్లకు వేసవి సెలవులు లేవు పోరాట ఫలితంగా ఈ సంవత్సరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మే నెల మొత్తం వేసవి సెలవులు ప్రకటించారు. దీనికి ప్రభుత్వానికి దన్యవాదాలు తెలియచేసుకొని స్వీట్లు పంచుకున్నారు.

# నాణ్యత పరిణామాలు చూసాకనే ధాన్యం తూకం వేయాలి

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**



**మెట్‌పల్లి:(తెలంగాణ వాణి ఆర్ సి ఇంచార్జ్)మే01**

పాక్స్ ఆధ్వర్యంలో కొనుగోలు నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ సందర్శించారు.ఈ సందర్భంగా మండలంలోని కొండ్రికర్ల, వేంపేట గ్రామాలతో పాటు మల్లాపూర్ మండలంలోని రాఘవపేట ఫాక్స్ కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని తప్పనిసరిగా తేమశాతాన్ని పరిశీలించి నాణ్యత గల ధాన్యాన్ని తూకం వేయాలని ఆదేశించారు. తూకము పూర్తయిన ధాన్యము 24 గంటల్లో లారీల్లో సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలన్నారు. డాటా ఎంట్రీ, ట్యాబ్ ఎంట్రీలను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ రైతులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లతోపాటు తాగునీటిని అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ప్యాడి క్లీన్ మిషన్లను తప్పకుండా అందుబాటులో ఉండేట్లు చూసే బాధ్యత కొనుగోలు కేంద్రాల నిర్వాహకులదే అన్నారు. కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు ఆర్డీవో శ్రీనివాస్,డి ఆర్ డి ఓ రఘువరన్ తహసిల్దార్ వీర్ సింగ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా పెద్దమ్మ జాతర ఉత్సవాలు ప్రారంభం

**మల్లాపూర్:మే01**



మండలంలోని ముత్యంపేటలో ముదిరాజుల ఆరాధ్య దైవం నీలగిరి పెద్దమ్మ జాతర ఉత్సవాలు గురువారం గ్రామాభివృద్ధి కమిటీ ముత్యంపేట వారి ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి.ప్రతి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఐదవ సంవత్సరం ప్రారంభంలో మెట్‌పల్లి పట్టణానికి పెద్దమ్మ తల్లిని డప్పుల చప్పులతో పోతరాజుల విన్యాసాల మధ్య అమ్మవారిని తల్లిగారి ఇంటికి తీసుకువెళ్తారు.గత నెల 20వ తేదీన మెట్‌పల్లి పట్టణానికి తీసుకు వెళ్లగా.నిన్న గురువారం మెట్‌పల్లి నుండి డప్పుల చప్పులతో పోతరాజుల విన్యాసాలతో దాదాపు10,000 మంది భక్తులు పెద్దమ్మ తల్లిని తీసుకొని పాదయాత్రతో ముత్యంపేట ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో గద్దెపై నిలిపారు.గురువారం నుండి నాలుగు రోజులపాటు ఆదివారం వరకు భక్తుల దర్శనార్థంగద్దెపైనే అమ్మవారు ఉంటారు.తిరిగి నాలుగవ తేదీ ఆదివారం అమ్మవారిని గ్రామంలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో పునః ప్రతిష్ట చేస్తారు.మూడో తేదీ శనివారం అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.పెద్దమ్మ తల్లి జాతర ఉత్సవాలకు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల నుండి దాదాపు లక్ష మంది భక్తులు అమ్మవారి దర్శించుకుని మొక్కిన మొక్కులు చెల్లించుకుంటారు.

## పది ఫలితాలలో విద్యార్థుల ప్రభంజనం

**మెదక్ : మే 01 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి ఫలితాలను విడుదల చేసిన 10 ఫలితా నేపథ్యంలో ఓ ప్రకటన విడుదల చేసిన సందర్భంగా అదే స్ఫూర్తితో ఉన్నత చదువులలో కూడా అద్భుతంగా రాణించాలని ఇంకా కష్టపడి పై చదువులో మరింతగా రాణించాలని ఫెయిల్ అయిన వారు కూడా ఆధర్య పడకుండా ఇంకా కష్టపడి పట్టుదలతో సాధించి విజయం సాధించాలని జీవిత ప్రయాణంలో ఒక్కొక్కసారి క్రింద పడడంలో తప్పులేదు కింద పడ్డ వెంటనే ధైర్యంగా మళ్లీ తప్పు అను కూడాగ్రహించి ముందుకు సాగాలని కోరుకుంటున్నాను విద్య స్ఫూర్తితో ముందుకు రావాలని కోరుకుంటున్నాను ముందు ముందుగా ఉన్నత స్థాయికి ఎదగాలని మనసారా కృతజ్ఞతలు కోరుకుంటున్నాను తెలంగాణ మాస్టీ (ఎస్సీ) 45 కుల హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దళిత రత్న అవార్డు గ్రహీత బుద్ధుల స్వామి నా కుమారుడు టెన్త్ క్లాస్ స్టూడెంట్స్ బుద్ధుల సుమన్ఏ305 మార్కులతో సాధించి విజయం సాధించాడు.

## పది ఫలితాలలో శ్రీచైతన్య విద్యార్థుల ప్రభంజనం

**హుజురాబాద్: మే 01, (తెలంగాణ వాణి)**

తెలంగాణా పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ఎల్లాపూర్ బ్రాంచ్ శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు తమ సత్తా చాటారు. ఈ ఫలితాలలో 579 మార్కులతో రాజ్ పురోహిత్ జాహ్నవి, బండి అనన్య, 577 మార్కులతో బైకాని రక్షిత్, 575 మార్కులతో ఈగ అభిగ్న లు మెరిశారు. కోల వర్షిత్ కుమార్ 563, ఒజ్జల రిషిక 560, బండి లక్ష్మీ ప్రణతి 550 మార్కులు సాధించారు. 32 మంది విద్యార్థులకు గాను 500 మార్కులకు పైగా 19 మంది విద్యార్థులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి మాట్లాడుతూ... తమ పాఠశాల చక్కటి బోధనా కరిక్యులమ్, షెడ్యూల్ ఖచ్చితంగా అనుసరించటం వలన ఇంతటి ఫలితాలు సాధించటం జరిగిందని అన్నారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణా శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, ఏజీఎం పద్మాకర్, కో ఆర్డినేటర్ తిరుమల రెడ్డి, డీన్ రజనీకాంత్, సీ ఇంచార్జీ మధు, అధ్యాపక బృందం అభినందించారు. ఈ ఫలితాల పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు తమ హర్షం వ్యక్తం చేశారు.

## వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఎం ఈ ఓ వెంకటేశ్వర్లు బుగ్గారం వారి మేరకు**

**జగిత్యాల/ బుగ్గారం :మే 1 (తెలంగాణ వాణి విలేకరి)**




జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం కేంద్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వేసవి శిక్షణ శిబిరాలను 6 నుండి 9 వ తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు కోరారు. బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు నోటు బుక్కులు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరం 15 రోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో వివిధ అంశాలపై ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ పురుషోత్తం, ఎంఐఎస్ రాజేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన పై ప్రజల్లో వ్యతిరేకత పెరిగింది.

**కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు.**

**అయిలేని మల్లికార్జున రెడ్డి బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిది.**



**హుస్నాబాద్ మే 1 (తెలంగాణ వాణి ఆర్ సి)**

బి ఆర్ యస్ పార్టీ రజతోత్సవ సందర్భంగా హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి లో జరిగిన భారీ బహిరంగ సభ విజయ వంతం కావడం తో కాంగ్రెస్ పార్టీ కడుపు లో మంట తయారు అయినట్లు స్పష్టంగా కనబడుతుందని టిఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి విలేకరుల సమావేశంలో అన్నారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులకు భయం పట్టుకొని కే సి ఆర్ పై ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడు తున్నారని, ప్రభుత్వం పై పదిహేను నెలల్లోనే ప్రజల్లో వ్యతిరేకత మొదలు అయి%శీ%దని, ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం చెందిందని, కాంగ్రెస్ ప్రభుత్వం బి ఆర్ యస్ పార్టీ నాయకులపై విమర్శలు చేయడం తప్ప రిపాలన లో శ్రద్ధ చూపడం లేదని, బి ఆర్ యస్ పార్టీ నాయకులు ప్రజా సమస్యలు కోసం మాట్లాడు తే ఓర్వలేక కేసులతో భయ పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైన బి ఆర్ యస్ పై అనవసరం అయినా విమర్శలు మానుకొని ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.లేకుంటే రానున్న రోజుల్లో బి ఆర్ యస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశం లో బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి, సీనియర్ నాయకులు అయిలేని గాల్ రెడ్డి, మేకల వికాస్ యాదవ్, గోపగోని అరవింద్ గౌడ్, మంద జానకి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.ం

## కార్మికుల సమస్యల పరిష్కా రం కోసం ప్రభుత్వాలు చోరువ చూపాలి.

**హుస్నాబాద్ మే 1 (తెలంగాణ వాణి ఆర్ సి)**



మే డే సందర్భంగా కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు అయిలేని మల్లికార్జున్ రెడ్డి హుస్నాబాద్ మండలం పందిల్ల గ్రామంలో మే డే జెండా ఎగరవేశారు. వారు మాట్లాడుతూ అనేక మంది పోరాట యోదుల త్యాగ ఫలితంగా కార్మికుల హక్కులు సాధించుకోవడం జరిగిందని, అనాడు కంపెనీ ల లో కార్మికులు రోజుకు 18 గంటల పని చేసే వారని పని గంటలు తగ్గించాలని కోరుతూ కార్మికులు పోరాటం చేసినారని,ఆ పోరాటం లో అనేక మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయినారని, ఆ పోరాట ఫలితం గానే ఈ రోజున రోజుకు 8 గంటల పని దినం సాధించుకున్నారని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా జీతాలు పెరుగాలని, కార్మికులకు సరియినా ప్రభుత్వ వైద్య సేవలు అందించాలని, పెన్షన్ సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యల పై చోరువ తీసుకొని పరిష్కారం చేసే విధంగా చూడాలని కోరారు.ఈ కార్యక్రమం లో కార్మిక సంఘ%శీ% గౌరవ అధ్యక్షులు అయిలేని మల్లికార్జున రెడ్డి అధ్యక్షులు ఆవర్ల రాజయ్య పందిళ్ళ మాజీ సర్పంచ్ తోడేటి రమేష్, ఎంపీటీసీ జయ,మహేందర్ రెడ్డి,రాజు, మల్లయ్య, బాలయ్య, రాజయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తితో శ్రామిక వర్గాలకు న్యాయం

**ధర్మారం: మే 1 (తెలంగాణ వాణి విలేకరి)**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని దొంగతుర్తి గ్రామంలో 139 వ ప్రపంచ మేడే దినోత్సవం హమాలి కార్మిక సంఘం అధ్యక్షుడు ఎలిగేటి గంగయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా బైక్ ర్యాలి నిర్వహించి సిఐటియు జెండా ఆవిష్కరించారు. ఇటీవల ధర్మారం వ్యవసాయ మార్కెట్ యార్డు లో హమాలి కార్మికుడు మెడవేని రాజేశం ప్రమాదవశాత్తు మృతి చెందగా ఆయన ఆత్మ శాంతికి 2 నిమిషాలు మౌనం పాటించారు,అనంతరం నాయకులు మాట్లాడుతూ హమాలీ కార్మిక సంఘం, రైతు సమస్యల సాధన సమితి సంఘం నాయకులు, జిపి కార్మికులు కలిసి గ్రామ ప్రజల సమన్వయంతో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. రాజ్యాంగంలో కల్పించిన చట్టాలు మానవ హక్కుల రక్షణ కోసం సమరశీల ఐక్యత పోరాటాలు నిర్మించి ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కొరకు న్యాయమైన సిద్ధాంతాన్ని శ్రామిక వర్గానికి తెలియపరచి చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత విద్యావంతుల పైన సామాజిక కార్యకర్తల పైన ఉన్నదని గొట్టి లింగయ్య అన్నారు. కార్మికులందరూ అనుభవిస్తున్న హక్కులన్నీ బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించారని గుర్తుచేశారు.8 గంటల పని విధానాన్ని,ఎంప్లాయ్మెంట్ ఎక్చైజ్ ఏర్పాటు, సమాన పనికి సమాన వేతనం, స్త్రీలకు ప్రసూతి సెలవులు, ప్రావిడెంట్ ఫండ్, పింఛను, కార్మిక సంఘాల ఏర్పాటు, సమ్మె హక్కులను మొదలగు ఎన్నో హక్కులు భారత రాజ్యాంగం ద్వారా మనకు ఇప్పించారని ఈ విత్రమైన రోజును ఆ మహనీయున్నీ స్మరించుకోవడం ఎంతో అవసరం ఉందని నాయకులు కొనియాడారు.

# పదవ తరగతి ఫలితాలలో ముష్టిపల్లి విద్యార్థుల ప్రతిభ

నాంపల్లి మే 1( తెలంగాణ వాణి ప్రతినిధి)



నాంపల్లి మండలం ముష్టిపల్లి గ్రామం లో నిన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవతరగతి ఫలితాల్లో ముష్టిపల్లి జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థులు వంద శాతం ప్రతిభను కనబరిచారు. దీన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గ్రామ సెంటర్ లో గ్రామ ప్రజల సమక్షంలో సన్మానం చేసి ప్రోత్సహించారు మొదటి స్థానం లో గోరటి భాను ప్రసాద్ 511 మార్కులు సాధించాడు. అశ్విని రెండవ స్థానం సంపాదించారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది దామోదర చారి,వీరయ్య ,ఈదయ్య గ్రామ పెద్దలు గుండాల అంజయ్య,గండు నాగేంద్ర బాబు, ఈదయ్య,వెంకటయ్య,లక్ష్మయ్య,చిన్న కొండయ్య,పాఠశాల విద్యార్థులు పాల్గొని భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకోవాలని కోరారు. అనంతరం కేక్ కట్ చేసుకుని తినిపించుకున్నారు భాన సంచాలతో తమ సంతోషాన్ని వ్యక్తం గ్రామస్తులు.

# గల్ఫ్ కార్మికుడు చొప్పిరి లింగయ్యను పరమార్శించిన సిపిఐ నేతలు.

## గల్ఫ్ బాధితులను ఆదుకొని న్యాయం చేయాలి.

## సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్ సిపిఐ బృందం.

హుస్నాబాద్ మే 1 (తెలంగాణ వాణి ఆర్ సి)

పేదరికంతో అల్లాడుతూ ఇటీవల దుబాయ్ కివెళ్లి అప్పుల పాలై ఆర్థిక ఇబ్బందులతో సతమతమై పోతున్నా చోప్పరి లింగయ్య ఆనారోగ్య భారీన పడి అపస్మారక స్థితిలోకి వెల్లిన లింగయ్యను ఇండియాకి రప్పించేందుకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాని కి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ కృతజ్ఞతలు తెలిపారు. సిపిఐ నేతలతో కలిసి గడిపె మల్లేశ్ చోప్పరి లింగయ్యను పరమార్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసు కున్నారు. దుబాయ్,అరబ్బు దేశాల్లో ఉండి ఇండియాకు రాకుండా అనేక ఇబ్బందులు పడుతున్నా గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చోరవ తీసుకోవాలనిగల్ఫ్ దేశాల్లో మగ్గుతున్న కార్మికులను ఆదుకు నేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని గడిపె మల్లేశ్ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎగ్గోజు సుదర్శన్ చారి,సిపిఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి పోదిల కనక స్వామి,వంగోజు భాస్కరా చారి,దండుగులఎల్లయ్య,దొంతరవేని రజిత, శివరాత్రి మల్లయ్య దొంతరవేని రాజవ్వ తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక అయిన యువతి

తెలంగాణ వాణి ప్రతినిధి,మే 01,వేములవాడ :



జూనియర్ బెంచ్ (సివిల్ జడ్జి) పరీక్షల్లో వేములవాడ పట్టణానికి చెందిన సంకెపల్లి జాహ్నవి అర్హత సాధించారు. పట్టణంలోని భీమేశ్వరాలయం వీధికి చెందిన సంకెపల్లి హరికిషన్ కూతురు జాహ్నవి ఉస్మానియా యూనివర్సిటీలో బీకాం, ఎల్ఎల్ బీ, ఎల్ఎల్ఎం పూర్తి చేశారు. ప్రస్తుతం న్యాయశాస్త్రంలో ఆమె పీహెచ్ డీ చేస్తున్నారు. నాలుగో ప్రయత్నంలో జడ్జిగా ఆమె అర్హత సాధించారు.

# బాధ్యతలు స్వీకరించిన మానకొండూరు తహసిల్దార్

మానకొండూర్ ఆర్ సి మే 1 (తెలంగాణ వాణి)

మానకొండూరు మండలానికి నూతనంగా బదిలీపై వచ్చిన తహసిల్దార్ కే విజయ్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన బి రాజేశ్వరి రామడుగు బదిలీపై వెళ్లారు. విజయ్ కుమార్ తిమ్మాపూర్ తహసిల్దార్ గా పని చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా కృషి చేస్తాం అని అన్నారు.

# తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు

హైదరాబాద్/ శేరిలింగంపల్లి మే 01 (తెలంగాణవాణి విలేకరి)



శేరిలింగంపల్లి నియోజకవర్గంలోటిడిపిపార్టీ ఆఫీసులో మేడేసందర్భంగా కార్మికుల శు భాకాంక్షలు తెలియజేసిన చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కట్ట వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఎందరో మహానుభావులు జరిపిన పోరాట ఫలితంగా క కార్మిక లోకంలొ చైతన్యం వెళు విరిసింది అలనాటి దోపిడీ విధానాలను సమూలంగా మార్చుకొని కార్మికులు తమ హక్కులను సాధించుకున్న రోజు ఇది కార్మిక శక్తి లేనిదే సమాజం ముందుకెళ్లదు కానీ ఇప్పుడున్న ప్రభుత్వాలు నవరత్నలాంటి కంపెనీలను ప్రైవేటు ఇజం చేస్తూ కార్మికుల హక్కులను కాల రాస్తుంది ఇలాంటి విధానాలను విడనాడాలని కార్మిక లోకం కోరుకుంటుంది కానీ కార్మికుల హక్కులను కాలరాస్తూ నాయకులే మేడే వేడుకల్లో పాల్గొనడం ఆచార్యాన్ని కలిగిస్తుంది సందర్భాన్ని పురస్కరించుకొని ఇకనైనా అలాంటి విధానాలను విడ నాడాలని విజ్ఞప్తి చేస్తూ మరి ఒకసారి ప్రపంచ కార్మిక దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేసుకుంటున్నాను శేర్లింగంపల్లి నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్డులను వివిధ డివిజన్లో కోఆర్డినేటర్లకు అందజేయడం జరిగింది సభ్యత్వం పొందిన వారి సభ్యత్వ కార్డును వారి ఇంటి దగ్గరికి వెళ్లిఅందజేయవలసిందిగాతెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు చిట్టిబాబు బిఎస్ఎన్ కిషోర్ చేవెళ్ల పార్లమెంట్ అడక్ కమిటీ సభ్యులు గూడెపు రాఘవులుమధుమోహన్ పోయిన సుబ్బారావు కోటేశ్వరరావురాకేష్ చౌదరి బాలాజీసుస్మిత సునీత బాలాజీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడంజరిగింది

# మేడే సందర్భంగా జహీరాబాద్ లో భారీ బైక్ ర్యాలీ, జెండాల ఆవిష్కరణలు

జహీరాబాద్/టౌన్: మే 1(తెలంగాణ వాణి ప్రతినిధి)



త్యాగాల కొలిమిలో నుండి ఎర్రజెండా పుట్టిందని, పోరాటం ద్వారానే హక్కులు సాధించబడతాయని, మేడే స్ఫూర్తితో లేబర్ కోడ్స్ రద్దు కై ఉద్యమిద్దామని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వీరం మల్లేష్ అన్నారు. మేడే సందర్భంగా మహీంద్రా పరిశ్రమ నుంచి సీఐటీయూ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం శ్రామిక్ భవన్ వద్ద జెండా ఆవిష్కరించి ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో హక్కుల సాధన కోసం ఉద్యమిద్దామన్నారు. చికాగో నగరంలో 8గంటల పనిదినాల కోసం రక్తం చిందించి ప్రాణాలర్పించిన మహత్తర కార్మిక పోరాటం మేడేగా ప్రసిద్ధికెక్కిందన్నారు. అదే స్ఫూర్తితో కార్మిక వర్గం ఎన్నో హక్కులు సాధించుకుందన్నారు. మోడీ అధికారం చేపట్టిన నుండి చరిత్రలో ఎన్నడూ లేనంత దౌర్భాగ్యకరమైన పరిస్థితులను సృష్టించారు. అత్యంత హేయమైన పద్ధతులకు పాల్పడుతూ కార్మికుల చట్టాలను పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చేస్తున్నారు అన్నారు. తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించి శతాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తున్నారు. అందులో భాగంగానే కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ తెస్తుందని వీటితో పెద్ద ఎత్తున కార్మికులకు నష్టం కలిగించే అవకాశం ఉందని, మేడే స్ఫూర్తితో లేబర్ కోడ్స్ రద్దు కోసం ఉద్యమిద్దమని అన్నారు. అంతకు ముందు వివిధ పరిశ్రమలు, మున్సిపల్ తదితర స్థలాల్లో సీఐటీయూ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మహిపాల్, వివిధ పరిశ్రమలు, రంగాల సీఐటీయూ నాయకులూ కనకరెడ్డి, సందీప్ రెడ్డి, గణేష్, నరేష్, బక్కన్న, యశోదమ్మ, చంటి, సంజీవ్, తదితరులున్నారు.

# తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో 'మేడే' వేడుకలు

తెలంగాణ వాణి ప్రతినిధి,మే 01,వేములవాడ :




బుధవారం రోజున 'మే డే' ని పురస్కరించుకొని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటియూ అనుబంధం వేములవాడ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా 'మేడే' కార్యక్రమం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా కాంగ్రెస్ నాయకులు చిలుక రమేష్, పులి రాంబాబు,పీర్ మహమ్మద్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్,బీఆర్ఎస్ నాయకులు రామతీర్థపు రాజు,మాజీ కౌన్సిలర్ సిరిగిరి రామచంద్రం, బిజెపి పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్,కాంగ్రెస్ నాయకులు తోట రాజు, మైలారం రాము,దూలం భూమేష్, నీలం గురవయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం అశోక్ జెండా ఎగురవేసారు. అనంతరం అయన మాట్లాడుతూ కార్మికుల హక్కులు చికాగో నగరంలో జరిగినటువంటి మారణ హోమంలో సందర్భంగా హక్కులు సాధించుకోవడం జరిగిందని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను 44 కార్మిక చట్టాలుగా, నాలుగు కోట్లుగా విభజించి కార్మికులకు ద్రోహం చేస్తుందని,కార్మిక చట్టాలు యాజమాన్యాలకు అనుకూలంగా మార్చుతుందని ఆరోపించారు. అంతకు ముందు జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిలుక రమేష్,రామతీర్థపు రాజు, బింగి మహేష్,పులి రాంబాబు తదితరులందరు కార్మికులకు జరుగుతున్న అన్యాయాలపై గళంమెత్తారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు, వేములవాడ పట్టణ మున్సిపల్ అధ్యక్షులు వావిలాల లక్ష్మీ, కార్యదర్శి దుబారా లచ్చయ్య, ఉపాధ్యక్షులు సావనపల్లి శ్రీను, గుడిసె మల్లేశం, పెంట శంకర్, సి. హెచ్. శ్రీనివాస్,మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# మోదీ చిత్రపటానికి పాలాభిషేకం...

తెలంగాణ వాణి ప్రతినిధి, మే 01,వేములవాడ :




దేశంలోని జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బుధవారం రోజున ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (%జజూూ%) సమావేశంలో ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. ఈ సందర్భంగా వేములవాడ పట్టణంలో బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ, పట్టణ బిజెపి అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో బిజెపి కార్యకర్తలు సంబరాలు జరిపారు. ప్రధానమంత్రి మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ, కేంద్ర నిర్ణయాన్ని హర్షించారు. "ఇది సామాజిక న్యాయం దిశగా ముందడుగు" అని పార్టీ శ్రేణులు అభిప్రాయపడ్డారు. కులగణన ద్వారా వెనుకబడిన వర్గాలకు మెరుగైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి అవకాశాలు కల్పించేందుకు దోహదపడుతుందంటూ నేతలు తెలిపారు. దేశ అభివృద్ధిలో ప్రతిఒక్కరికి సమాన భాగస్వామ్యం ఉండాలన్న ప్రధాని నరేంద్ర మోదీ దృక్పథానికి ఇది ప్రతిబింబమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రేగుల మల్లికార్జున్, బిళ్ళ కృష్ణహరి, శేఖర్, శ్రీకాంత్, గడ్డమిది శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# షాదీఖానా భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

## ఎంఐఎం మండల అధ్యక్షుడు షేక్ రబ్బాని.


జహీరాబాద్/ఝరాసంగం: మే 1(తెలంగాణ వాణి ప్రతినిధి)

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల కేంద్రంలోని షాదీఖానా భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఎంఐఎం మండల అధ్యక్షుడు షేక్ రబ్బాని కోరారు. మంగళవారం పెండింగ్‌లో ఉన్న షాదీఖానా భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... షాదీఖానా నూతన భవన నిర్మాణానికి గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు జహీరాబాద్ ఎమ్మెల్యే కోట నుండి 20 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా షాదీఖానా పనులు పూర్తి చేయకపోవడం దారుణమన్నారు. కక్ష పూరితంగానే గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన పనులను అధికార పార్టీ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. షాదీఖానా పనులు పూర్తి కాకపోవడంతో ముస్లింలు పెళ్లిలు చేసుకోవడానికి ఇబ్బంది పడుతున్నారన్నారు.

# గురుకుల బాలికలను సత్కరించిన ఎమ్మెల్యే దంపతులు

## ఒక్కొక్కరికి ఐదేసి వేలు అందజేత

మానకొండూరు :ఆర్ సి



మే 1 (తెలంగాణ వాణి)టెన్త్ లో అత్యధిక మార్కులు సాధించిన మానకొండూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతీబా పూలే గురుకుల పాఠశాల బాలికలను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్వీట్లు తినిపించి శాలువాలతో సత్కరించారు. అత్యధిక మార్కులు సాధించిన ఎస్.చందన(580 మార్కులు), ఈ.సుప్రియ (571), ఎ.అలేఖ్య(568), ఈ. హర్షిత (566), కె.హర్షిత (566), కె.మాన్విత (563)లు గురువారం సాయంత్రం క్యాంపు కార్యాలయానికి వచ్చినప్పుడు ఎమ్మెల్యే దంపతులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, డాక్టర్ అనురాధ వారిని అభినందించారు. అంతే కాకుండా ఈ సందర్భంగా ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల చొప్పున నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఏకాగ్రత, పట్టుదలతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు న్నారు. ఇష్టంగా చదివితే కష్టమనిపించదని, చదవుల్లో రాణిస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఆర్సీఏ ఎం.అంజలి, ప్రిన్సిపాల్ జె.లావణ్య, ఉపాధ్యాయులు సిహెచ్ సునిత, ఆర్ మమత, ఎ.ఉమామహేశ్వరి, ఆర్ కృష్ణవేణి, జి.లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# మే డే శుభాకాంక్షలు తెలిపిన సమతా సంఘం అధ్యక్షులు

## మాసన్న గారి నాగరాజు

టేక్మాల్ / మే 0 1 ( తెలంగాణ వాణి ప్రతినిధి )

కార్మిక దినోత్సవం 2025 సంవత్సరానికి ప్రపంచవ్యాప్తంగా నేడు కార్మికుల దినోత్సవం. సందర్భంగా జగ్జీవన్ రామ్ సమతా సంఘం అధ్యక్షులు మాసన్న గారి నాగరాజు మాట్లాడుతూ. కార్మిక కర్షక. కార్మికుల కష్టాన్ని. విలువలను గుర్తించే రోజే మే డే . పని ప్రదేశాలలో శ్రమ విలువ. సమానత్వం. సాధన.న్యాయం. కోసమే కార్మికుల పోరాటం. అలాంటి కష్టజీవులందరికీ సమత సంఘం అధ్యక్షులు మాసన్న గారి.నాగరాజు కార్మిక కష్టజీవులందరికీ మే డే శుభాకాంక్షలు తెలిపారు.

# సివిల్ జడ్జిగా ఎంపికైన పద్మశాలి ముద్దుబిడ్డ కు ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో ఘన సత్కారం


హుజురాబాద్ మే 1 తెలంగాణ వాణి విలేఖరి రూరల్



స్థానిక విద్యానగర్ లోని బత్తుల మల్లేష్ నర్మద గార్ల ముద్దుబిడ్డ బత్తుల మానస జూనియర్ సివిల్ జడ్జిగా ఇటీవల ఎంపికైన సందర్భంగా గురువారం వారిని బీసీ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వారి గృహంలో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా చందుపట్ల జనార్ధన్ సొల్లు బాబు సందేల వెంకన్న మాట్లాడుతూ పద్మశాలి ముద్దుబిడ్డ జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు ఒక జడ్జిగా న్యాయం కోసం పోరాడుతూ అణగారిన అట్టడుగు వర్గాల ప్రజలకు సరియైనటువంటి న్యాయము అందే విధంగా తన వంతు సేవలను అందిస్తూ సమాజంలోని అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాన్ని చూరగొనాలని ఆకాంక్షించినారు కార్యక్రమంలో తల్లి బత్తుల నర్మదా బత్తుల మనోజ్ బత్తుల ఉమాదేవి బత్తుల అర్జున్ కట్కూరి రాజేందర్ సంకోజుల రాజయ్య గోస్కుల మధుకర్ మామునూరు ప్రవీణ్ తాటిపాముల కనకయ్య సంకోజు రాజయ్య సబ్బని రాజేందర్ కామెర లక్ష్మణ్ ఆకునూరి అచ్యుత్ పోగు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

# గురుకులంలో సీటు వచ్చిన ప్రవేశానికి నోచుకోని విద్యార్థులు

ధర్మారం: మే 01(తెలంగాణ వాణి విలేకరి)



తన కుమారుడు దయ్యాల మనీంద్ర శాయంపేట ప్రభుత్వ పాఠశాలలో 1 నుండి 4వ తరగతి వరకు చదువుకున్నాడని ఇటీవల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5 వ తరగతిలో ప్రవేశానికి నోటిఫికేషన్ రావటంతో తన కుమారుడు పరీక్ష రాసి ఉత్తీర్ణత చెందాడని సీటు వచ్చిన గురుకుల పాఠశాలకు సంబంధిత సర్టిఫికెట్లతో వెళ్లి అడ్మిషన్ చేసుకోవాలని కోరితే మీ బాబుకు 20 రోజులు వయసు తక్కువగా ఉన్నదని అడ్మిషన్ చేసుకోవడం లేదని మహేంద్ర తండ్రి దయ్యాల రమేష్ తెలంగాణ వాణి విలేకరితో తన గోడు వెళ్ళబోసుకున్నాడు. ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చదివించాలని అధికారులు ఆర్భాట ప్రచారాలు చేయడం ఎందుకని రమేష్ ప్రశ్నించాడు. ప్రైవేటు పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు అక్కడ నర్సరీ,ఎల్కేజీ, యూకేజీ, అనంతరం1వ తరగతిలో ప్రవేశం పొంది వారు గురుకుల పాఠశాలలో పరీక్షలు రాసి ప్రవేశాలు పొందుతున్నారు, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు వయసు తక్కువ ఉండటంతో ప్రవేశాలు నిలిపివేస్తూ తామేమి చేయలేమని ప్రిన్సిపాల్ చేతులెత్తేయడంతో తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని దీని దృష్ట్యా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని తన కుమారుతో పాటు సీటు వచ్చిన విద్యార్థులందరికీ గురుకుల ప్రవేశానికి అవకాశం కల్పించాలని రమేష్ వేడుకున్నాడు.

# యాదాద్రి కోర్టు నూతన జడ్జి చండీశ్వరీ దేవిని కలిసి సన్మానించిన బార్ అధ్యక్షులు శ్రీహరి

యాదగిరిగుట్ట మే 1(తెలంగాణ వాణి విలేఖరి)



యాదాద్రి నూతన జడ్జిగా చండీశ్వరి దేవి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిసి జడ్జి చండీశ్వరి దేవిని పూల మొక్కతో స్వాగతించి శాలువా తో సన్మానం చేశారు. ఈ సందర్భంగా బార్ అధ్యక్షులు సూదగాని శ్రీహరి మాట్లాడుతూ అడ్వకేట్లు బెంచ్ అండ్ బార్ డెకోలం డీసెన్సిగా వ్యవహరించాలని న్యాయవాదులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు గుడ్ల స్వామి సీనియర్ న్యాయవాది ఎం. రాజిరెడ్డి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పెంట రమేష్ ప్రధాన కార్యదర్శి ఐరేని కృష్ణ దండబోయిన గణేష్ యాదవ్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ బి .రేణుక కార్యవర్గ సభ్యులు బోందుగుల వినీత కనకరాజు న్యాయవాదులు డప్పు వీరస్వామి గొట్టిపాముల సాయికృష్ణ ఎరుకల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ శ్రీనివాస్

సైదాపూర్: మే:1 (తెలంగాణ వాణి విలేకరి )

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని నూతన తహసిల్దారుగా గురువారం ఉదయం 11 గంటల 05 నిమిషాలకు బాధ్యతలు స్వీకరించిన తాసిల్దార్ జి శ్రీనివాస్. వీణవంక నుండి బదిలీపై సైదాపూర్ మండల వచ్చిన తాసిల్దార్ జి శ్రీనివాస్ కార్యాలయ ఉద్యోగులు నూతన తాసిల్దార్ కు శుభాకాంక్షలు తెలిపుతు పుష్ప గుచ్చం అందజేసి అపూర్వ స్వాగతం తెలిపారు

TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
శుక్రవారం 02 మే 2025

## రక్తదానం చేయండి ప్రాణాలు కాపాడండి

**తుంగతుర్తి: మే 01 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి రక్తదానం చేసిన గుడిపాటి మహేందర్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని ఒకరి రక్తం దానంతో కొందరు ప్రాణాలను కాపాడుకోవచ్చునని రక్తదానానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలి అని అన్నారు.

## ఎలిమినేటి మాధవరెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**చౌటుప్పల్, మే 1 (తెలంగాణ వాణి ప్రతినిది)**



దివంగత మాజీ హెూంశాఖ మంత్రి వర్యులు స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి జయంతి సందర్భంగా గురువారం చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో ఉన్న మాధవరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన నందమూరి యువసేన రాష్ట్ర నాయకులు మరియు మాజీ వార్డు మెంబర్ దేప శ్యాంసుందర్ ముదిరాజ్ అనంతరం మాట్లాడుతూ మాధవ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో చెరగని ముద్రవేశారన్నారు. అలాగే ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని నేటికీ దండు మల్కాపూర్ గ్రామం ఇంత అభివృద్ధి పథంలో ఉందంటే ఆనాడు మాధవరెడ్డి చేసిన పనులు మరియు అయన ఆశయ సాధనకై గ్రామానికి వారి సతీమణి ఉమా మాధవరెడ్డి పంపిణీ చేసినటువంటి ఘాట్ కంచె భూముల పంపిణి గ్రామానికి బిక్ష అని ఇలాంటి మరెన్నో కార్యక్రమాలన్ని నిదర్శనమని అన్నారు. సాధారణ కార్యకర్త స్థాయి నుండి రాష్ట్ర రాజకీయాల్లోకి ఎదిగిన మాధవరెడ్డి జీవితం నేటి తరం యువతకు ఆదర్శమని మాధవరెడ్డి గారిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అభిమానులు దేప నాగేష్,బుర్ర అయోధ్య,యండి షాదిక్,పబ్బ శ్రీనివాస్, సుంకరి సత్యనారాయణ,పటేల్ వెంకట్ రెడ్డి,గుర్రం అంజయ్య,ఎలంకి వెంకటయ్య,రాచర్ల భద్రయ్య, చింతకింది బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ప్రథమ స్థానం

**తుంగతుర్తి: మే 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

నాగారం మండలం పసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శాంతినగర్ గ్రామానికి చెందిన షేక్ అజ్మత్ పదవ తరగతి ఫలితాల్లో 498/600 మార్కులు సాధించి పసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచినందుకు శాంతినగర్ గ్రామ యువకులు పెద్దలు హర్షం వ్యక్తం చేశారు ఇలానే ఇంకా ఉన్నత చదువుల్లో రాణించి తమ గ్రామానికి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరును తీసుకురావాలని అన్నారు అజ్మత్ చదువుకి ప్రోత్సహించిన అమ్మమ్మ తాతయ్య షేక్ హుస్సేన్ కాసింబి గార్లను సన్మానించి అజ్మత్ చదువుకి శాంతినగర్ గ్రామం తరపు నుంచి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మల్లెపాక ప్రవీణ్ కుమార్ షేక్ జానీ షేక్ నజీర్ భాష షేక్ సయ్యద్ షేక్ సలీం షేక్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు

## వంటిపులి గోపయ్య అన్నపూర్ణమ్మ ట్రస్ట్ సేవలు అభినందనీయం.

**కోదాడ : మే 01(తెలంగాణ వాణి ప్రతినిది)**

మండు వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు వంటిపులి గోపయ్య అన్నపూర్ణ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని కోదాడ ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని మార్కెట్ కార్యాలయం ఎదురుగా ఏర్పాటుచేసిన చలివేంద్రం వద్ద మండుటెండలో వెళ్లే బాటసారులకు గోపయ్య అన్నపూర్ణమ్మల కుమారుడు వంటిపులి వెంకటేష్ తో కలిసి తాగునీటిని అందించి మాట్లాడారు. వేసవిలో పాదచారులు, వాహనదారుల దాహార్తిని తీర్చేందుకు పట్టణంలో రద్దీగా ఉండే ప్రదేశాల్లో ఎంతో ఖర్చుపెట్టి ఎవరూ చేయని విధంగా ఏడు చోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేసి వంటి పులి గోపయ్య అన్నపూర్ణమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ వంటిపులి ప్రేమ్ కుమార్ చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమం లో కంపాటి శ్రీను, కాంపాటి పుల్లయ్య సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలో ఆటో కార్మికులు ఆగం

### కార్మిక లోక చైతన్యానికి కృషి మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

**తెలంగాణ వాణి, ఉమ్మడి వరంగల్ బ్యూరో, (మే 1) : ఐ**

కాజీపేట రైల్వే స్టేషన్ వద్ద ఉన్న ప్రతాపరుద్ర ఆటో యూనియన్ నిర్వహించిన మే డే ఉత్సవాలకు మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మొదట జెండాను ఎగరవేశారు.ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మిక లోకానికి శుభాకాంక్షలు తెలిపారు.కార్మికుల కోసం మే మాసం అంతా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నామన్నారు.కాంగ్రెస్ 16 నెలల పాలనలో ఆటో కార్మికుల జీవితాలు ఆగం అయ్యాయని అన్నారు.దాదాపు 50కి పైగా ఆటో కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ఎన్నికల వాగ్ధానం మేరకు ప్రతి సంవత్సరం ఒక్కో ఆటో కార్మికునికి 12 వేల రూపాయల భృతిని అందించాలని డిమాండ్ చేశారు.ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోని పక్షాన ఉద్యమిస్తామని తెలిపారు.ఉపాధి కార్మికుల నుంచి మొదలుకొని మున్సిపల్ కార్మికులకు వెంటనే వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.కార్మికుల పిల్లలు ఉన్నత చదువులు చదువుకోవాలని పరితపిస్తున్నామని అన్నారు.కార్మికుల పిల్లలకు ప్రత్యేక రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలు అని,రానున్న రోజుల్లో కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వాలపై పోరాడుతామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్పీఎఫ్ సీఐ ఛటర్జీ, ప్రతాపరుద్ర ఆటో యూనియన్ అధ్యక్షులు మొట్ల నర్సింగ్, ప్రధాన కార్యదర్శి సంతోష్, కోశాధికారి శంకర్ నాయక్, గడ్డం నరహరి, పాలడుగుల రవి, శివ, బొక్క స్వామి, బచ్చు అనిల్ కుమార్, జేకే, రమేష్, సంపత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## అధికారిగా ఉత్తమ సేవలను అందించిన రామ్ రెడ్డి

### బీసీ సంక్షేమ శాఖ అధికారి జి రామ్ రెడ్డి పదవీ విరమణ సభలో

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య




**తెలంగాణ వాణి,ఉమ్మడి వరంగల్ బ్యూరో, (మే 1) :**

బీసీ సంక్షేమ శాఖ అధికారిగా రామ్ రెడ్డి ఉత్తమ సేవలను అందించారని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి గడ్డం రామ్ రెడ్డి పదవీ విరమణ సన్మానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాకు చెందిన పలువురు అధికారులు బీసీ వెల్ఫేర్ అధికారి రామ్ రెడ్డి తో తమకు ఉన్న పరిచయం, విధినిర్వహణలో భాగంగా అధికారిగా ఆయన అందించిన స్ఫూర్తిదాయకమైన సేవలు గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఏ బాధ్యతలు అప్పగించిన సమర్థవంతంగా రామ్ రెడ్డి నిర్వర్తించారని తెలిపారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిగా రామ్ రెడ్డి ఉత్తమమైన సేవలను అందించారని అన్నారు. జిల్లాకు చెందిన ఒక్కో అధికారి పదవీ విరమణ పొందుతున్నారని అన్నారు. కొత్తగా వచ్చిన అధికారులకు సలహాలు, సూచనలు అందించాలని సూచించారు. రామ్ రెడ్డి పదవీ విరమణ అనంతరం భావి జీవితంలో కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో గడపాలని ఆకాంక్షించారు.జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా అధికారిగా రామ్ రెడ్డి అందించిన సేవలు, అందరితో ఆత్మీయంగా మెలిగి మంచి గుర్తింపు పొందారన్నారు.ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన రామ్ రెడ్డి తన ఉద్యోగ జీవితం, విధి నిర్వహణలో నిర్వర్తించిన బాధ్యతల గురించి వివరించారు.జిల్లా బీసీ వెల్ఫేర్ డిడిగా పనిచేసే జాయింట్ డైరెక్టర్ గా పదోన్నతి పొంది పదవీ విరమణ పొందిన గడ్డం రామ్ రెడ్డి సువర్ణ లత దంపతులను పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి మురళీధర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్, జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, డీఆర్డీవో మేన శ్రీను, టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్మోహన్ రావు, జిల్లా అధికారులు డాక్టర్ అప్పయ్య, బాలరాజు, సంజీవ రెడ్డి, నవీన్ కుమార్, ఇతర అధికారులు, రామ్ రెడ్డి కుటుంబ సభ్యులు, సన్నిహితులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

### వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి పై ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమీక్షా

**తెలంగాణ వాణి,ఉమ్మడి వరంగల్ బ్యూరో, (మే 1 )**



వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలోని వివిధ అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ల సమక్షంలో రెవెన్యూ, కుడా, ఆర్ అండ్ బీ, స్కిల్ డెవలప్మెంట్, ఇతర శాఖల అధికారులతో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో నియోజక వర్గం లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్,ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ ఏర్పాటు,కాజీపేట బస్టాండ్,కాజీపేట దర్గా ఆర్వోబీ, తదితర అభివృద్ధి అంశాలపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ సంస్థల భవనాలకు అనువైన ప్రభుత్వ భూములను గుర్తించాలని, ఆ భూముల సర్వే రిపోర్ట్ ను అధికారులు అందజేయాలన్నారు.అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కాజీపేట తహసీల్దార్ బావు సింగ్, కుడా పీవో అజిత్ రెడ్డి,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాలకు పరిశుభ్రమైన తాగునీరు ను సరఫరా చేయాలి

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా సాగేలా చర్యలు చెపట్టాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**తెలంగాణ వాణి,ఉమ్మడి వరంగల్ బ్యూరో, (మే 1 ) :**



జిల్లాలోని ప్రతి గ్రామం, ఆవాసాలకు పరిశుభ్రమైన తాగునీరును సరఫరా చేయాలని, అందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో తాగునీటి సరఫరా, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, రాజీవ్ యువ వికాసం పై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.సంబంధిత శాఖల అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ గ్రామాలలో తాగునీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన చోట్ల అద్దె ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. జీడబ్ల్యూఎంసి పరిధిలో కూడా తాగునీటి సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు. గ్రామాలు, ఆవాసాలలో తాగునీరు సరిగా సప్లై అవుతుందా లేదా అనేది చూడాలన్నారు. నీటి ట్యాంకులను శుభ్రం చేయించాలని, క్లోరినేషన్ సరిగ్గా జరిగే విధంగా పంచాయతీ కార్యదర్శులు చర్యలు చేపట్టాలన్నారు. పరిశుభ్రమైన తాగునీటిని సరఫరా చేసేందుకు పంచాయతీ కార్యదర్శులు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల అంశంపై కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు వేగవంతమైన చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారులకు వెరిఫికేషన్ ప్రక్రియను అధికారులు వేగంగా చేయాలన్నారు. ఆయా గ్రామాల లబ్ధిదారుల జాబితాను ఆన్లైన్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో బేస్మెంట్ దశకు వచ్చిన లబ్ధిదారులకు బిల్లు చెల్లింపు కోసం ఆన్లైన్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సంఖ్యను శుక్రవారం రోజున గ్రామాల వారీగా అధికారులు అందజేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ జాబితాను సమర్పించాలన్నారు. ఎంపిక చేసిన గ్రామాలలో లబ్ధిదారుల వివరాలను అందజేస్తే అందుకు సంబంధించి ప్రొసీడింగ్స్ ను ఇవ్వనున్నట్లు తెలిపారు. చేయూత పింఛన్లు, రాజీవ్ యువ వికాసం పై కలెక్టర్ మాట్లాడారు. రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక జాబితా ఈ నెల 10వ తేదీ నాటికి పూర్తి కావాలాన్నారు. జాబితా లోని లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ను చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి రవీందర్, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, మిషన్ భగీరథ ఎస్ఈ మల్లేశం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి మురళీధర్ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ అధికారి శ్రీలత, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ప్రేమకళ, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, ఎంపీడీవోలు,ఎంపీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పదిహేను రోజులో ఎల్లారెడ్డి బస్టాండ్ ను ప్రారంభిస్తాము:

**ఎల్లారెడ్డి మే01 తెలంగాణ వాణి ప్రతినిధి**

ఎల్లారెడ్డి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ మరియు ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రశిలించారు. బస్టాండ్ లో సీసీ రోడ్డు ను త్వరిత గతిన పూర్తి చేసి 15 రోజుల్లో ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలనీ అన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. మధ్యలోనే ఆగిపోయిన బస్టాండ్ నిర్మాణ పనులు మరియు ఆసుపత్రి నిర్మాణ పనులు ఆర్థిక మంత్రి గారితో మాట్లాడి 4 కోట్ల నిధులు విడుదల చేయడానికి కృషి చేసాము అని మదన్ మోహన్ గుర్తు చేసారు.

## భవన నిర్మాణ సంఘ కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు



**ఎల్లారెడ్డి మే01 తెలంగాణ వాణి ప్రతినిధి**

మే డే సందర్భంగా ఎల్లారెడ్డి మండల కేంద్రంలో మౌలాన్ ఖేడ్ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు. విలేజి అధ్యక్షుడు కుసల కంటి సాయిలు కొబ్బరికాయ కొట్టి భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం జెండా ఎగిరేయడం జరిగింది ఉపాధ్యక్షుడు బాబు ప్రధాన కార్యదర్శి బాలరాజ్ కోశాధికారి పిట్ల రాములు నాయకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 1 వ తేదీన జరుపుకునే కార్మిక దినోత్సవ. ప్రజాల కార్మికుల శెలవుదినంగా. చాలా దేశాలలో మే ఒక్కటి రోజు, అంతర్జాతీయ కార్మిక దినోత్సవం లేదా కార్మిక దినోత్సవంతో ఏకీభవిస్తాయి. ఇవి అన్నీ కూడా కార్మికుల పోరాటం, కార్మికుల ఐక్యతను గుర్తిస్తాయి. కార్మికులు అందరూ ఐక్యమత్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి పిట్ల రాజు సలహాదారుల హనుమంతు. ప్రవీణ్ రమేష్ మైపాల్ చంద్రశేఖర రావు సతీష్ కుమార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## నూతన జడ్జిలకు స్వాగతం తెలిపిన న్యాయవాదులు

**లక్షెట్టిపేట మే 01(తెలంగాణ వాణి)**

లక్షెట్టిపేట: పట్టణంలో నూతన సీనియర్ సివిల్ జడ్జి గా డీ. రామ్మోహన్ రెడ్డి, జూనియర్ సివిల్ జడ్జిగా కాసమల్ల సాయికిరణ్ లు ఛార్జ్ తీసుకోవడం జరిగిందన్నారు. స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు జడ్జిలకు శాలువాతో సన్మానించి, పుష్ప గుచ్చము అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, ఉపాధ్యక్ష ,కార్యదర్శులు కొమిరెడ్డి సత్తన్న, జాయింట్ సెక్రటరీ, సత్యగౌడ్,కోశాధికారి సుమన్ చక్రవర్తి, లేడీ రెప్రెసెంటేటివ్ పద్మ, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఆర్ ప్రకాశం, శివశంకర్, ఏజీపీ సత్యం, సీనియర్ న్యాయవాదులు రాజేశ్వర్ రావు, భూమరెడ్డి,గోవిందరావు , కారుకూరి సురేందర్,అక్కల శ్రీధర్,గాండ్ల సత్యనారాయాణ, నాకు నగురు .రవీందర్, పాల్సన్,రాజేశ్వర్, తాజాద్దీన్ ,ఆనంద్ బాబు,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ పట్టాను అందుకున్న వైరా ఎమ్మెల్యే తనయురాలు మాలోత్ చందన

**జూలూరుపాడు మే 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తనయురాలు మాలోత్ చందన పాతీమ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ సైన్స్ కాలేజీలో ఎంబిబిఎస్ డిగ్రీ పట్టాను అందుకున్న సందర్భంగా రాందాస్ నాయక్ దంపతులు హర్షం వ్యక్తం చేశారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతోనే తన ముగ్గురు పిల్లల్లో ఇద్దరు ఆడపిల్లల్ని వైద్య వృత్తిలో తన కొడుకుని ఇంజనీరింగ్ లో చేర్పించడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. తనతో పాటు తన కుటుంబం కూడా వైరా నియోజకవర్గ ప్రజలకు సేవలందించేందుకు శక్తిమంతుని లేకుండా చేస్తారని ఆశిస్తున్నట్టు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మేడే వేడుకలు

**పెగడపల్లి: మే 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా పెగడపల్లి మండల కేంద్రంతో పాటు కీచులాటపల్లి ఎల్లాపూర్ రాజారాం పల్లి లో ఏఐటియుసి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగాయి. మే డే సందర్భంగా ర్యాలీ పోలీస్ స్టేషన్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేసిన అనంతరం భూమేశ్వర్ ఎఐటియుసి జండా ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాధించుకున్న 8 గంటల రద్దు చేసే ప్రయత్నం ప్రభుత్వాలు చేస్తున్నాయని సమాన పనికి సమాన వేతనం చట్టం అమలు చేయాలని బోనస్ యాక్ట్ లను తొలగించి ఉద్యోగ భద్రత దెబ్బతీసే విధంగా టైం బాండ్ ఎంప్లాయిమెంట్ విధానాన్ని అమలు చేయబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా నాయకులు శనిగరపు ప్రవీణ్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మల్లారపు నరసయ్య, ఏఐటీయూసీ మండల కన్వీనర్ రాచర్ల సురేష్, బొమ్మెన శంకర్, బొమ్మన బాబు, సిగిరి రాజ్ కుమార్, ఆత్మకూరి రాజేశం మరియు తదితరులు పాల్గొన్నారు.ర్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మల్లారపు నరసయ్య, ఏఐటీయూసీ మండల కన్వీనర్ రాచర్ల సురేష్, బొమ్మెన శంకర్, బొమ్మన బాబు, సిగిరి రాజ్ కుమార్, ఆత్మకూరి రాజేశం మరియు తదితరులు పాల్గొన్నారు.



# హిట్-3లో నాని నట విశ్వరూపం

## చీకటి కోణాన్ని ఆవిష్కరించే ప్రయత్నం



తెలుగు ప్రేక్షకులకు ఫ్రాంఛైజీ రుచిని 'హిట్' సినిమాలు బలంగా చూపించాయి. నాని కీలక పాత్రలో 'హిట్: ది థర్డ్ కేస్'తో మూడో చిత్రం విడుదలయ్యింది. ప్రచార చిత్రాలు, ఫ్రాంఛైజీపై ఉన్న నమ్మకం ఈ సినిమాపై మరిన్ని అంచనాల్ని పెంచాయి. దర్శకుడు శైలేష్ కొలను మూడో సినిమాతో ఎలాంటి ప్రభావం చూపించాడు. క్రూరత్వం నింపుకొన్న అర్జున్ సర్కార్ అనే పోలీస్ పాత్రలో నాని నటన ఎలా ఉందన్నదే సినిమా కథ. అర్జున్ సర్కార్ (నాని) ఐపీఎస్ అధికారి. జమ్మూకశ్మీర్‌లోని హోమిసైడ్ ఇన్వెస్టిగేటివ్ టీమ్ (హిట్)లో విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో క్రూరమైన ఓ హత్య కేసు వెలుగులోకి వస్తుంది. అది ఎవరు చేశారో పరిశోధిస్తుండగా అచ్చం అదే తరహాలో దేశవ్యాప్తంగా 13 హత్యలు జరిగిన సంగతి వెలుగులోకి వస్తుంది. దీని వెనుక ఓ పెద్ద నెట్‌వర్క్ ఉందని అర్జున్ తెలుసుకుంటాడు. దాన్ని ఛేదించేందుకు బిహార్, గుజరాత్ తదితర ప్రాంతాలకు వెళ్తాడు. ఆ కేస్ కొలిక్కి వచ్చేలోపు అర్జున్ విశాఖకి బదిలీ అవుతాడు. అక్కడికి వచ్చాక కూడా ఈ కేస్‌ని ఛేదించేందుకు ఏం చేశాడు? వరుసగా జరుగుతున్న ఈ హత్యల వెనుక దాగిన చీకటి కోణాలేమిటి?వాటిని చేయిస్తున్నది ఎవరు? ఆయనకీ మృదుల (శ్రీనిధి)కీ మధ్య ఉన్న సంబంధం ఏమిటి? తదితర విషయాల్ని తెరపై ఆవిష్కరించారు. ఫ్రాంఛైజీ వచ్చిన తొలి రెండు 'హిట్' సినిమాల్లో పరిశోధనాత్మక కోణమే ఎక్కువ. మూడో కేసుగా రాసుకున్న ఈ కథలో నేర పరిశోధనతో పాటు-, ఓ చీకటి ప్రపంచాన్నీ ఆవిష్కరించాడు దర్శకుడు. భయపెట్టే ఆ ప్రపంచంలోకి హీరో వెళ్లడం, తను అనుకున్న లక్ష్యాన్ని ఛేదించడం ఇందులో కీలకం. అయితే, ఆ చీకటి ప్రపంచాన్ని చూపించిన విధానంలోనే సమస్యలున్నాయి. నాని సినిమాలో అలాంటి ప్రపంచాన్ని చూడటం కాస్త ఇబ్బందిగా అనిపిస్తుంది. సమాజంలో హింసాత్మక ఆలోచనల్ని మరింతగా ప్రేరేపించినట్టుగా ఉండే ఈ చీకటి కోణం, రక్తం ఏరులై పారే సన్నివేశాలు సున్నిత మనస్తత్వమున్న ప్రేక్షకులకు మింగుడు పడవు. నిజంగా మన చుట్టూ ఉన్న మనుషులకి ఇలాంటి ఆలోచనలు వస్తే ఏమిటనే భయాన్ని పెంచుతుందీ చిత్రం. పలు హాలీవుడ్ చిత్రాల్ని గుర్తు చేసే ఈ కథ, నేపథ్యం... ఓ మంచి క్రైమ్ థ్రిల్లర్ అనుభూతినైతే పంచుతుంది. కథ, కథనాలు చాలావరకూ ఊహకు తగ్గట్టుగా సాగినా నాని నటన, ఆయన పోషించిన అర్జున్ సర్కార్ పాత్ర సినిమాని నిలబెడతాయి. సీటీకే ప్రపంచం ఒకటి ఉందని హీరో కనిపెట్టే సన్నివేశాలు సినిమాకి కీలకం. పద్మవ్యూహంలాంటి ఆ ప్రపంచంలోకి హీరో అడుగు పెట్టడం, అక్కడ చేసే పోరాటం ద్వితీయార్ధంలో కీలకం. ఓ గేమ్ తరహాలో సాగే యాక్షన్ ఘట్టాలు సినిమాకి హైలైట్. నాని తనలోని పతాక స్థాయి నటనను ఆవిష్కరించాడు. చాలాసార్లు నాని వన్ మ్యాన్ షో చేశాడు. అర్జున్ సర్కార్ పాత్రలో ఆయన ఒదిగిన తీరు, గాఢతతో కూడిన ఆయన నటన, పోరాట ఘట్టాలు ఈ సినిమాకి హైలైట్. కథానాయిక శ్రీనిధి శెట్టి పాత్రలోనూ బలం ఉంది. ప్రతినాయకుడిగా ప్రతీక్ బబ్బర్ నటన మెప్పించినా, విలనిజం హీరోకి సవాల్ విసిరేలా ఉండదు. సముద్రఖని, కోమలి ప్రసాద్ అలవాటైన పాత్రల్లోనే కనిపిస్తారు. పతాక సన్నివేశాల్లో పలువురు నటుల మెరుపులు సినిమాకి ప్రధాన ఆకర్షణ.

# శ్రీవిష్ణు సింగిల్ మూవీ డైలాగ్‌ల వివాదం

## మంచువిష్ణుకు క్షమాపణలు చెప్పిన శ్రీవిష్ణు

టాలీవుడ్ యంగ్ హీరో శ్రీవిష్ణు హ్యాట్రిక్ హిట్స్ తో దూసుకెళ్తున్నాడు. సినిమా సిన్మాలు తన మార్కెట్ పరిధి పెంచుతుంటూ తనకంటూ మినిమం గ్యారెంటీ మార్కెట్ ఉండేలా చేసుకున్నాడు. ఈ యంగ్ హీరో నటించిన లేటెస్ట్ సినిమా సింగిల్. గీతా ఆర్ట్స్ బ్యానర్ లో అల్లు అరవింద సమర్పణలో డైరెక్టర్ కార్తిక్ రాజు దర్శకత్వం వహించిన ఈ సినిమాలో హాట్ బ్యూటీ కేతికా శర్మ, లవ్ టుడే భామ ఇవానా హీరోయిన్లుగా నటిస్తున్నారు. వేసవి కానుకగా మే 9న ఈ చిత్రాన్ని విడుదల కానుంది. అందులో భాగంగా ఇటీవల ఈ మూవీ ట్రైలర్ రిలీజ్ చేశారు. అయితే ట్రైలర్ లో మంచు విష్ణు నటించిన కన్నప్ప సినిమాలోని శివయ్యా డైలాగ్ ను అలాగే మంచు కురిసి పోవడం వంటి కొన్ని డైలాగ్స్ ఇప్పుడు పలు వివాదాలకు కారణం అయ్యాయి. శ్రీ విష్ణు చెప్పిన ఈ డైలాగ్స్ కు కన్నప్ప టీమ్ నొచ్చుకోవడంతో వారికీ క్షమాపణలు చెప్తూ శ్రీ విష్ణు మాట్లాడుతూ మా సింగిల్' మూవీ ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి చాలా మంచి రెస్పాన్స్ వచింది. అయితే ట్రైలర్‌లోని కొన్ని డైలాగ్స్ కు 'కన్నప్ప' టీమ్ హర్ట్ అయిందని తెలిసింది. తెలిసిన వెంటనే ఈ వీడియో చేస్తున్నాం. ఆ డైలాగ్స్ ఉద్దేశపూర్వంగా చేసినవి కాదు, అది తప్పుగా కన్వే అయింది. వెంటనే మేము ఆ సన్నివేశాలను సినిమాలో నుండి తొలగించాం.చిరు, బాలయ్య, వెంకటేష్, అల్లు అరవింద్ గారి రిఫరెన్స్ లను పాజిటివ్ గా తీసుకున్నాం. ఎవరికైనా ఇబ్బంది కలిగించి ఉంటే సారీ. ఇకపై ఇలాంటివి జరగకుండా చూసుకుంటాం. మేమంతా ఓ కుటుంబంలా ఉంటాం. ఒకరిని ఒకరం బాధపెట్టుకోవాలనే ఉద్దేశం నాకు లేదని వీడియో రిలీజ్ చేసాడు శ్రీ విష్ణు.


# పంజాబ్ ఆరో విజయం

2025 ఐపీఎల్?లో పంజాబ్ ఆరో విజయం నమోదు చేసింది. బుధవారం జరిగిన మ్యాచ్?లో పంజాబ్ 4 వికెట్ల తేడాతో నెగ్గింది. చెన్నై నిర్దేశించిన 191 పరుగుల లక్ష్యాన్ని పంజాబ్ 19. 4 ఓవర్లలో ఛేదించింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (72 పరుగులు), ప్రభ్?సిమ్రమన్ సింగ్ (54 పరుగులు) హాఫ్ సెంచరీలతో అదరగొట్టారు. చివర్లో శశాంక్ సింగ్ (23) రాణించాడు. చెన్నై బౌలర్లలో పతీరణ, ఖలీల్ అహ్మద్ చెరో 2, నూర్ అహ్మద్, జడేజా తలో 1 వికెట్ దక్కించుకున్నాకు. సూపర్ ఇన్నింగ్స్?తో అదరగొట్టిన అయ్యర్?కుే. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ దక్కింది.కాగా, తాజా విజయంతో పంజాబ్ ప్లేఆఫ్స్?కు మరింత చేరువైంది. ఇప్పటివరకు ఆడిన 10 మ్యాచ్?ల్లో ఆరో విజయంతో (1 ఫలితం తేలలేదు) టాప్ 2లోకి దూసుకెళ్లింది. ప్రస్తుతం పంజాబ్ 13 పాయింట్లతో రెండో స్థానంలో కొనసాగుతోంది. మరోవైపు ఎనిమిదో ఓటమితో చెన్నై ప్లే ఆఫ్స్ రేస్ నుంచి నిష్క్రమించింది. కాగా, చెపాక్‌లో సీఎస్కేకు వరుసగా ఇది ఐదో ఓటమి. ఐపీఎల్ చరిత్రలో చెన్నై జట్టు చెపాక్ మైదానంలో వరుసగా ఇన్ని మ్యాచ్‌ల్లో ఓడిపోవడం ఇదే తొలిసారి. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన చెన్నై జట్టు 19.2 ఓవర్లలో 190 పరుగులకు ఆలౌటయ్యింది. చెన్నై బ్యాటర్లలో సామ్ కరన్ (88బీ 47 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్స్‌లు) అదరగొట్టాడు. డెవాల్డ్ బ్రెవిస్ (32బీ 26 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించాడు. చాహల్‌కు హ్యాట్రిక్ దక్కింది. అర్ష్‌దీప్‌సింగ్ 2, యాన్సెన్ 2, ఒమర్జాయ్, హర్‌ప్రీత్ బ్రార్‌లు చెరో వికెట్ తీశారు గత మ్యాచ్ వర్షం కారణంగా రద్దవగా తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ సమష్టి కృషి చేసింది. 19.4 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 194 పరుగులు చేసి మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య 23 పరుగులకే ఔటవగా.. ప్రభు సిమ్రాన్ సింగ్ అర్ధ శతకంతో అదరగొట్టాడు. 36 బంతుల్లో 54 పరుగులు చేసి 5 ఫోర్లు, 3 సిక్సర్లతో రాణించాడు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ భారీ స్కోర్ చేసి మరోసారి తన విలువను చాటి చెప్పాడు. 41 బంతుల్లో 72 పరుగులు చేసి దుమ్మురేపాడు. 5 ఫోర్లు, 4 సిక్సర్లు బాది విలువైన ఇన్నింగ్స్ శ్రేయస్ ఆడాడు. నేహాల్ వదెరా (5) నిరాశపర్చగా.. శశాంక్ సింగ్ 23 పరుగులతో జట్టుకు కావాల్సిన గెలుపు రన్స్‌ను సాధించాడు. సూర్యాన్ష్ హెగ్డే ఒక పరుగుకే ఔటవగా.. జోష్ ఇంగ్లిస్, మార్కో జెన్సన్ కొన్ని పరుగులు చేసి మ్యాచ్‌ను ముగించారు.అత్యంత పేలవ ప్రదర్శన కనబరుస్తున్న చెన్నై సూపర్ కింగ్స్‌లో బౌలర్లు కూడా ఓటముల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. పంజాబ్ కింగ్స్ బ్యాటర్లపై మొదట చేతులెత్తేసిన బౌలర్లు అనంతరం పట్టుసాధించినా కూడా చివరి వరకు కొనసాగించలేకపోయారు. ఖలీల్ అహ్మద్, మతీష పతిరణ రెండేసి వికెట్లు తీయగా.. రవీంద్ర జడేజా, నూర్ అహ్మద్ ఒక్కొక్క వికెట్ పడగొట్టారు. బౌలర్లకు తోడు క్యాచ్‌లు వదిలిపెట్టడం జట్టుకు పరాభవం పట్టింది. హ్యాట్రిక్ ఓటమితో చెన్నై సూపర్ కింగ్స్ పరాజయాల సంఖ్య 8కి చేరాయి. ఆడిన 10 మ్యాచ్‌ల్లో రెండు మాత్రమే గెలిచి 8 మ్యాచ్‌లను ఓడిపోయి పాయింట్ల పట్టికలో ఆఖరున నిలిచింది. ఇప్పటికే ప్లేఆఫ్స్ అవకాశాలను కోల్పోయిన ఎల్లో ఆర్మీ మిగతా రెండు మ్యాచ్‌ల్లో గెలిస్తే కొంత పరువు నిలబెట్టుకుంది. లేకపోతే అత్యంత ఫెయిల్యూర్ జట్టుగా ముద్ర వేసుకుంటుంది. నిలకడగా ఆడుతూ ప్లేఆఫ్స్ అవకాశాలను మెరుగుపర్చుకుంటున్న పంజాబ్ కింగ్స్ మరో మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. ఆడిన 10 మ్యాచ్‌ల్లో 6 విజయాలు సొంతం చేసుకోగా.. ఐదు ఓటములను చవిచూసింది. పంజాబ్ ప్రదర్శన ఇదే స్థాయిలో కొనసాగితే సీజన్‌లో ముందడుగు వేసే అవకాశం ఉంది.



# సినిమాల కోసం ఆస్తులు అమ్ముకున్నాం


## మూవీ డిజాస్టర్‌పై రకుల్ భర్త జాకీ భగ్నాని ఆవేదన



టాలీవుడ్‌లో ఒకప్పుడు టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన అందాల ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్. తెలుగులో అవకాశాలు తగ్గాక బాలీవుడ్ చెక్కేసింది. అక్కడ ఆడపాదడపా సినిమాలు చేస్తూ తన స్నేహితుడు జాకీ భగ్నానిని వివాహం చేసుకుంది. పెళ్లయ్యాక కూడా వీరి రాత మారడం లేదు. రకుల్ నటిగా మంచి అవకాశాలు అందిపుచ్చుకోలేకపోతుంది. అలానే రకుల్ ప్రీత్ సింగ్ భర్త అయిన జాకీ నిర్మాతగా రాణించలేకపోతున్నారు. ఆయన బాలీవుడ్ అగ్ర నటులు అక్షయ్‌కుమార్, ట్రైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రలలో 'బడే మియా ఛోటే మియా' అనే భారీ బడ్జెట్ చిత్రం నిర్మించారు. గత ఏడాది వేసవిలో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. అయితే ఈ మూవీ వైఫల్యంపై తాజాగా జాకీ స్పందించారు. ఈ చిత్రం వలన తాము ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, సినిమా కోసం ఆస్తులు సైతం తాకట్టు పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందని జాకీ స్పష్టం చేశారు. ఇది నాకు జీవితంలో ముఖ్యమైన గుణపాఠం నేర్పింది. ఒక ప్రాజెక్ట్‌ని భారీ స్థాయిలో నిర్మిస్తే సరిపోదని, మూవీ రిలీజ్ అయ్యాక అర్థమైంది. మా కథతో ప్రేక్షకులు ఎందుకు కనెక్ట్ కాలేకపోయారనే దానిపై ఒక్కసారి విశ్లేషించుకోవాలి. ప్రేక్షకుల నిర్ణయం సరైనదే కావచ్చు, వారిని తప్పు పట్టకుండా దీనిని ఒక పాఠంగా స్వీకరించి భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు- జరగకుండా జాగ్రత్త పడాలి అని జాకీ అన్నారు. ఇక ఈ మూవీ కలెక్షన్స్ గురించి మాట్లాడిన ఆయన మేము పెట్టిన పెట్టు-బడిలో 50 శాతం తక్కువే వసూళ్లు వచ్చాయి. ఈ విషయాలు చెప్పడం వలన ఎలాంటి ప్రయోజనం ఉండదు కాని, లాభాలు ఆర్జించాలనే ఉద్దేశంతో చిత్రం తీసాం.కాని అనుకున్న లక్ష్యం చేరుకోలేకపోయాం అని జాకీ భగ్నానీ ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, అలీ అబ్బాస్ జాఫర్ దర్శకత్వంలో సైన్స్ ఫిక్షన్ యాక్షన్ ఎంటర్-టైనర్‌గా 'బడే మియా ఛోటే మియా' తెరకెక్కగా, ఇందులో పృథ్వీరాజ్ సుకుమారన్, మానుషి చిల్లర్, అలయ ఎఫ్, సోనాక్షి సిన్హా వంటి తారలు కీలక పాత్రలు పోషించారు.

# వేవ్స్ సమ్మిట్‌లో ఒక్కటైన తారలు

నాలుగు రోజులపాటు ప్రతిష్ఠాత్మకంగా వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ -వేవ్స్ ముంబై వేదికగా



జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో అట్టహాసంగా ప్రారంభమైంది. 'కనెక్టింగ్ క్రియేటర్స్.. కనెక్టింగ్ కంట్రీస్' అనే ట్యాగ్ లైన్ తో ఈ వేవ్స్ సమ్మిట్ ను నిర్వహిస్తుంది. ఇది మీడియా, వినోద పరిశ్రమలను ఒకచోట చేర్చే నాలుగు రోజుల కార్యక్రమం కాగా, ఆ కార్యక్రమానికి మీడియా, వినోద రంగానికి చెందిన సీఈఓలు, పరిశ్రమలకి చెందిన ప్రముఖులు హాజరు అయ్యారు. ఈ సదస్సును ప్రధాని మోదీ గురువారం ప్రారంభించారు. వేవ్స్ అనేది కేవలం ఒక పదం కాదని.. ఇది సంస్కృతి, సృజనాత్మకత, చలనచిత్ర సంగీతం, గేమింగ్, కథ చెప్పడం.. లాంటి కలయిక అంటూ వివరించారు. గత వందేళ్లలో భారతీయ సినిమా ఉన్నత శిఖరాలకి కూడా చేరుకుందని ప్రధాని స్పష్టం చేశారు. ఈ సమ్మిట్‌లో బాలీవుడ్ నటులు అమితాబ్ బచ్చన్,రణ్‌బీర్ కపూర్,దీపికా పదుకొనే, ప్రియాంక చోప్రా, రజనీకాంత్, చిరంజీవి, మోహన్ లాల్ సహా ఇతర ప్రపంచ తారలు పాల్గొన్నారు. అయితే రజనీకాంత్, మోహన్ లాల్, హేమ మాలిని, చిరంజీవి, అక్షయ్ కుమార్, మిథున్ చక్రవర్తి, మోహన్ లాల్ కలిసి ఓ గ్రూప్ ఫొటో దిగారు. ఈ పిక్ ఎంతగానో ఆకట్టుకుంది. చాలా రోజుల తర్వాత ఆ నాటి సీనియర్ హీరోలు అందరు కలిసి ఇలా ఫొటో దిగగా, ఇప్పుడు ఈ పిక్ నెట్టింట వైరల్ అవుతుంది. అలనాటి స్టార్స్ ఇలా ఒకే గ్రూప్ పిక్‌లో చూడడం చాలా ఆనందంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

# డెవాల్డ్ బ్రెవిస్ గాలిలో విన్యాసాలు

## బంతిని గాల్లోకి ఎగురవేస్తూ కళ్లు చెదిరే క్యాచ్



ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా బుధవారం జరిగిన చెన్నై వర్సెస్ పంజాబ్ కింగ్స్ మ్యాచ్‌లో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. ఈ మ్యాచ్‌లో చెన్నై ప్లేయర్ డెవాల్డ్ బ్రెవిస్ అలియాస్ జూనియర్ ఏబీడీగా పిలిచే ఈ సౌతాఫ్రికా ప్లేయర్..గాలిలో విన్యాసాలు చేస్తూ.. తన ఫీల్డింగ్‌తో ఆకట్టుకున్నాడు. ఇక ఈ సీజన్‌లో ప్లేఆఫ్ ఆశలను సజీవంగా ఉంచుకోవాలంటే చెన్నై సూపర్ కింగ్స్ తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో డెవాల్డ్ బ్రెవిస్ అద్భుతం సృష్టించాడు. జట్టు వరుస ఓటములతో నిరాశలో ఫ్యాన్స్‌కు తన అద్భుత ప్రదర్శనతో ఉత్సాహాన్ని ఇచ్చాడు. శశాంక్ సింగ్ కొట్టిన బంతిని సిక్స్ పోనివ్వకుండా ఒడిసిపట్టుకున్నాడు. అతను పట్టి క్యాచ్‌ను చూస్తే.. వావ్ ఇది అబ్బుతం అనాల్సిందే.చెన్నై వేదికగా పంజాబ్ వర్సెస్ చెన్నై మధ్య జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసి 191 పరుగుల విజయలక్ష్యాన్ని పంజాబ్ ముందు ఉంచింది చెన్నై సూపర్ కింగ్స్.. ఇక 191 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి పంజాబ్ కింగ్స్ జట్టు బరిలోకి దిగింది. పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్ 18వ ఓవర్ కొనసాగుతోంది. ఈ వోవర్‌లో చెన్నై బౌలర్ జడేజా వేసిన బంతిని బ్యాటర్ సిక్సర్‌గా మలిచేందుకు భారీ షాట్ ఆడాడు. అయితే, బాల్ బౌండరీ వద్ద నిల్చున్న డెవాల్డ్ బ్రెవిస్ వద్దకు వచ్చింది. ఇక అతను గాలిలో విన్యాసాలు చేస్తూ.. ఆశ్చర్యకరమైన రీతిలో బాల్‌ను పట్టుకున్నాడు. పంజాబ్ బ్యాటర్ శశాంక్ సింగ్ కొట్టిన బంతి గాలిలోకి లేచి, బౌండరీ లైన్ దాటి వెళ్లడం కనిపించింది. బౌండరీ వద్ద నిలబడిన బ్రెవిస్ బంతిని గమనించాడు. దాన్ని సిక్స్ పోనివ్వకుండా ఒడిసిపట్టుకున్నారు. రెండుసార్లు బౌండరీ లైన్ దాటి మరీ బంతిని గాల్లోకి ఎగురవేస్తూ కళ్లు చెదిరే క్యాచ్ పట్టి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచాడు. దీంతో సిక్స్ పోతుందనుకున్న బంతిని బ్రెవిస్ క్యాచ్ పట్టి ఔట్ చేయడంతో.. బ్యాటర్ షాకవుతూ పెవిలియన్ చేరాడు.బ్రెవిస్ తన అద్భుతమైన ఫీల్డింగ్‌తో కళ్లు చెదిరే క్యాచ్ పట్టి.. జట్టు వరుస ఓటములను చూసి నిరాశలో ఉన్న అభిమానుల్లో ఉత్సాహం నింపాడు. బ్రెవిస్ పట్టిన క్యాచ్ చూసి స్టేడియంలో ఉన్న చెన్నై ఫ్యాన్స్ మొత్తం కేకలు వేశారు. ఇక బ్రెవిస్ క్యాచ్ పట్టిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నారు. ఈ వీడియో చూసిన ఫ్యాన్స్ అందరూ.. కళ్లు చెదిరేలా ఉంది వర్మా అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఇక ఈ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ చెన్నై 4వికెట్ల తేదాతో విజయం సాధించింది. ఇక ఓటమితో చెన్నై సూపర్ కింగ్స్ ఈ సీజన్‌లో ప్లే ఆఫ్స్ రేసు నుంచి వైదొలిగినట్లైంది.

Printed, Published and Ownd by: JERIPOTHULA SAMPATH, PRINTED AT SRI BALAJI,H.NO:4-485, TILAK ROAD,DIST: KARIMNAGAR-505 001(TELANGANA)PUBLISHED AT H.NO 3-6-307, SUBHASH NAGAR, KARIMNAGAR, MDL, DIST: KARIMNAGAR -505 001 (T.S) EDITOR : JARIPOTHULA SAMPATH,RNI , NO APTEL /2012/53127 CELL :9912758107 Email:telanganavani1@gmail.com